ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 05, అక్టోబర్ 2026 16 పేజీలు





## తాగునీటి సరఫరాలో..
# నిర్లక్ష్యం వద్దు

రూ.12.89 కోట్ల అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భూమి పూజలు

స్కూలు రోడ్లు వంతెనల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి కావాలి

మధిర పట్టణంలో పదివేల మందికి నైపుణ్య శిక్షణ

ఎర్రుపాలెం పర్యటనలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం అక్టోబర్ 4 ప్రభాతవార్త
ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.12.89 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం శంకుస్థాపన చేశారు. మండలానికి చేరుకున్న ఆయనకు నాయకులు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. తొలుత ఎర్రుపాలెం మండల కేంద్రంలో రూ.5.35 కోట్ల చేపట్టనున్న



2వ పేజీలో...



**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**
తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే సాగు చేసిన పంటలను కాపాడేందుకు చివరి తడికి నీటిని విడుదల చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల విజ్ఞప్తి మేరకు సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు విడుదల చేస్తున్నామని చెప్పారు. పంటలు ఎండిపోకుండా అవసరమైన నీటిని అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.

2వ పేజీలో...

## సాగర్ ఆయకట్టుకు...
# గోదావరి జలాలు



రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని గోదావరి జలాలను విడుదల చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సాగర్ ఆయకట్టుతోపాటు అశ్వారావుపేట, కొత్తగూడెం,పినపాక,వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు కూడా అదనంగా నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

**ఆయకట్టు, ప్రాజెక్టులకు నీరు..**

పినపాక నియోజకవర్గంలోని తుమ్మల చెరువు ఆయకట్టుకు, అలాగే వైరా ప్రాజెక్టు, వెంగళరాయసాగర్ ప్రాజెక్టు, సింగభూపాలెం ప్రాజెక్టు, లంకాసాగర్ ప్రాజెక్టులకు కూడా గోదావరి జలాలను అందించేందుకు

పంటలను కాపాడేందుకు చివరి తడికి నీటి విడుదల !!

మంత్రి తుమ్మల వెల్లడి

లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు విద్యుత్ సరఫరా

రైతులు ఆందోళన చెందొద్దు.. !!

నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ప్రత్యేక చర్యలు



2వ పేజీలో...

# ప్రభుత్వ స్థలంపై దామోదరుడి కన్ను?

తల్లి పదవిని అడ్డం పెట్టుకుని కొత్త దందా?

బూడిగడ్డలో 15 కుంటల భూమిపై హక్కుల వాదన..

కోర్టు ఆర్డర్‌తో సరిహద్దుల ఏర్పాటుకు యత్నం



**కొత్తగూడెం, ప్రభాతవార్త:**
ప్రభుత్వ భూముల పరిరక్షణపై మరోసారి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొత్తగూడెం పట్టణంలోని బూడిగడ్డ ప్రభుత్వ పాఠశాల సమీపంలో సర్వే నంబర్ 143లోని 15 కుంటల స్థలంపై తాజాగా తలెత్తిన వివాదం రాజకీయ, అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా

5వ పేజీలో...

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఖమ్మంకు చెందిన మహిళ మృతి

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఖమ్మం చెందిన మహిళ ఒకరు దుర్మరణం చెందారు. ఖమ్మం నగర శివార్లలో గల పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సింహాద్రినగర్‌కు చెందిన దారం సుప్రజ (31) అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందారు. సుప్రజ అమెరికాలోని



2వ పేజీలో...

# ముడుపులు చెల్లిస్తే ఏ మూలకున్న భూమి కైనా రిజిస్ట్రేషన్ చేస్తాం...

సింగరేణి భూములకు రిజిస్ట్రేషన్లు ఎలా..?
- దళారులతో ములాకత్.. అడ్డగోలు రిజిస్ట్రేషన్లు
- రిజిస్ట్రేషన్ విలువను బట్టి ముడుపులు
- సాధారణ వ్యక్తులు పోతే నిబంధనల అడ్డంకులు

లింకు డాక్యుమెంట్లు లేకుండానే ఇండ్లు, స్థలాల బదలాయింపులు



## తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వద్దు

### మొదటి పేజీ తరువాయి..

ఎర్రుపాలెం నుంచి జమలాపురం వరకు బీటీ రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో రూ.55 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. ఆ తర్వాత రామాపురం గ్రామానికి చేరుకున్న ఆయన గ్రామం నుండి నుంచి కొత్తపాలెం వరకు రూ.6.15 కోట్ల అంచనా తో చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణం పనులకు, ఇదే గ్రామంలోని ఎస్సీ కాలనీలో కు 13 లక్షల చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, రెమిడిచర్లఎస్సీ కాలనీలో రూ.71 లక్షల చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజలు చేశారు. అనంతరం ఆయన జమలాపురం కు చేరుకొని అక్కడ వాసిరెడ్డి ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిపి వివిధ శాఖల అధికారు లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని, ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు.

గ్రామాలలో తాగునీటి సమస్య పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.మధిర నియోజకవర్గంలో 9 స్కూళ్లను ఆధునికీకరించి అన్ని సదుపాయాలతో మోడల్ స్కూళ్లగా తీర్చిదిద్దాలని 59 కోట్ల 67 లక్షల రూపాయలను మంజూరు చేశామని, ఆధునికీకరణ, సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేసి, విద్యార్థులకు త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు.రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బ్రిడ్జిల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రహదారుల విస్తరణ, వివిధ అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు పనులు అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా వేగంగా సాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని 10వేల మంది మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి, స్వయం ఉపాధి కల్పించేలా డిమాండ్ ఉన్న వృత్తులలో నైపుణ్య శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం అన్నారు. భూ రీసర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రజా ఫిర్యాదులకు తావులేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు గడువులోగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు టీ. మధుసూదన్, వీ. మోహన్ రావు, సి ఈ గౌతం రెడ్డి, ఎస్ ఈ శ్రీనివాసా చారి, పీఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, తహశీల్దార్ సునీత ఎలిజబెత్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

### మొదటి పేజీ తరువాయి..

చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఆయా ప్రాజెక్టులు, చెరువుల పరిధిలోని ఆయకట్టుకు నీరు అందించి సాగు చేసిన పంటలను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**లిఫ్టలకు విద్యుత్ సరఫరా..**

పంటలను కాపాడుకునేందుకు అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను వినియోగించుకుంటున్నామని తుమ్మల తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు కూడా విద్యుత్ సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. లిఫ్ట్ల ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పొలాలకు అందించి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**సీఎం ఆదేశాలతో ప్రత్యేక చర్యలు..**

తీవ్ర వర్షాభావ పరిస్థితులు, నీటి లభ్యతలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగు చేసిన పంటలను కాపాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నీటిని విడుదల చేస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. రైతాంగం ఆందోళన చెందాల్సి న అవసరం లేదని, పంటల పరిరక్షణకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**నీటిని వృథా చేయొద్దు...**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదావరి జలాలను రైతులు పొదుపుగా వినియోగించుకోవాలని తుమ్మల సూచించారు. నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకుంటే మరింత విస్తీర్ణంలోని పంటలను కాపాడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును సద్వినియోగం చేసుకోవాల్సి న అవసరం ఉందన్నారు.

సాగర్ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే వేసిన పంటలకు చివరి తడి అందించడమే లక్ష్యంగా నీటి విడుదల చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు. సాగర్ ఆయకట్టుతోపాటు పినపాక నియోజకవర్గంలోని తుమ్మల చెరువు ఆయకట్టు, వైరా, వెంగలరాయ సాగర్, సింగభూపాలెం, లంకాసాగర్ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టుకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతుల పంటలను కాపాడేందుకు నీటి విడుదలతోపాటు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు విద్యుత్ సరఫరా చేసి అన్ని విధాలుగా సహకరిస్తామని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ప్రభుత్వ స్థలంపై దామోదరుడి కన్ను?

### మొదటి పేజీ తరువాయి..

మారింది. ఇప్పటికే వందలాది చెట్లతో పట్టణ ప్రకృతి వనం ఉన్న ఈ స్థలంలో ప్రజా అవసరాల కోసం రూ.70 లక్షల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శిలాఫలకం ఏర్పాటు చేశారు. అంతే కాక 2017లో డీసీసీబీ భవన నిర్మాణానికి సుమారు ఐదు కుంటల స్థలాన్ని నాటి జిల్లా కలెక్టర్ కేటాయించినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

అయితే ఇదే స్థలంపై కొందరు వ్యక్తులు ప్రైవేటు హక్కుల పత్రాలు చూపిస్తూ కోర్టును ఆశ్రయించడం, తాజాగా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఆధారంగా స్థలంలో సరిహద్దులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ వ్యవహారంలో దామోదరుడి పాత్రపై కూడా స్థానికంగా చర్చ జరుగుతోంది. తల్లి పదవిని అడ్డం పెట్టుకుని ప్రభుత్వ స్థలంపై హక్కు సాధించే ప్రయత్నం జరుగుతోందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

**ప్రభుత్వ భూమికి ప్రైవేటు పత్రాలు ఎలా?**

సర్వే నంబర్ 143లోని స్థలంలో ఇప్పటికే పట్టణ ప్రకృతి వనం కొనసాగుతోంది. మరోవైపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.70 లక్షలతో శిలాఫలకం ఏర్పాటు చేశారు. 2017లో డీసీసీబీ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించినట్లు బ్యాంకు వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వ రికార్డుల్లో కేటాయింపులు.. ప్రజా వినియోగానికి అభివృద్ధి పనులు.. ప్రభుత్వ సంస్థల ఆధీనానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని చెబుతున్న సమయంలో అదే భూమిపై ప్రైవేటు వ్యక్తులు హక్కులు కోరడం పలు ప్రశ్నలకు తావిస్తోంది.

**ఇళ్లు లేవు.. ఇంటి నంబర్లు ఎలా?**

స్థానికుల ప్రకారం వివాదాస్పద స్థలంలో సంబంధిత వ్యక్తులకు శాశ్వత ఇళ్లు లేదా నిర్మాణాలు లేవు. అయినప్పటికీ గతంలో కొన్ని ఇంటి నంబర్లు పొందినట్లు, ఫిర్యాదుల నేపథ్యంలో వాటిని మున్సిపల్ అధికారులు రద్దు చేసినట్లు సమాచారం. అయితే ఇప్పుడు అదే పాత ఇంటి నంబర్లు, పట్టాలు, ఇతర పత్రాలను చూపిస్తూ హక్కులు కోరుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు నిర్మాణం లేని స్థలానికి ఇంటి నంబర్లు ఎలా వచ్చాయి? అవి రద్దయితే వాటి ఆధారంగా హక్కుల పత్రాలు ఎలా చెల్లుబాటు అవుతాయి? అన్నదే ఇప్పుడు కీలక ప్రశ్న.

**కోర్టు ఆర్డర్‌తో ముగ్గు.. ఉద్రిక్తత**

శనివారం కొందరు వ్యక్తులు కోర్టు నుంచి పొందిన ఇంజక్షన్ ఆర్డర్లను చూపిస్తూ స్థలంలో ముగ్గు పోసి సరిహద్దులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు. దీంతో బూడిగడ్డ స్థల పరిరక్షణ కమిటీ సభ్యులు, స్థానికులు అక్కడికి చేరుకుని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకోగా పోలీసులు, స్థానికులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చినట్లు సమాచారం. తమకు కేటాయించిన స్థలంలో ఆక్రమణ ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ డీసీసీబీ వర్గాలు కూడా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

**రికార్డులు బయటపెడితే అసలు కథేంటి?**

ఈ వివాదంలో ఆరోపణలు, ప్రత్యారోపణల కంటే ప్రభుత్వ రికార్డులే కీలకం. సర్వే నంబర్ 143లోని 15 కుంటల భూమి అసలు స్వరూపం ఏమిటి? 2017లో డీసీసీబీకి కేటాయించిన భూమి ఇదేనా? ప్రకృతి వనం, కమ్యూనిటీ హాల్‌కు సంబంధించిన ఉత్తర్వులు ఏమిటి? గతంలో జారీ చేసిన ఇంటి నంబర్లు ఎందుకు రద్దయ్యాయి? ఆ తర్వాత హక్కుల పత్రాలు ఎలా వచ్చాయి? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

ఒకే భూమిపై ప్రభుత్వ కేటాయింపులు, ప్రజా వినియోగం, మరోవైపు ప్రైవేటు హక్కుల పత్రాలు ఎలా వచ్చాయి? ఎవరి అండతో ఈ పత్రాలు పుట్టుకొచ్చాయి? తల్లి పదవిని అడ్డం పెట్టుకుని ప్రభుత్వ స్థలంపై హక్కు సాధించే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణల్లో వాస్తవమెంత? అన్నది అధికారుల సమగ్ర విచారణతోనే తేలాల్సి ఉంది. ప్రభుత్వ భూమి అయితే పరిరక్షించాలి.. ప్రైవేటు భూమి అయితే హక్కు నిర్ధారించాలి. కానీ ఒకే స్థలంపై రెండు భిన్న వాదనలు ఉన్న నేపథ్యంలో రికార్డుల్లో దాగిన అసలు నిజాన్ని అధికారులు బయటపెట్టాల్సి న సమయం ఆసన్నమైంది.

**బంజారా కమ్యూనిటీ హాల్కు కేటాయించాలి: వీరు నాయక్, జేఏసీ చైర్మన్**

కార్పొరేషన్ పరిధిలోని బూడిదగడ్డలో వివాదాస్పదంగా మారిన స్థలంలో బంజారా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ స్థలం అని తెలిసినా కానీ రాజకీయ అండదండలతో కొంతమంది కబ్జాలకు పాల్పడుతున్నారు. అయితే డిసిసిబి బ్యాంక్ నిర్మాణానికి కేటాయించిన విధంగా ఐదు గుంటల స్థలాన్ని కేటాయించి, మిగిలిన స్థలంలో బంజారా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చొరవ తీసుకోవాలి. దీనిపై కలెక్టర్ ను కలిసి విన్నవించుకున్నట్లు చెప్పారు.



## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

### మొదటి పేజీ తరువాయి..

సెయింట్ లూయిస్లో రెస్టారెంట్ నిర్వహిస్తూ అక్కడే నివసిస్తున్నారు. గత రాత్రి రెస్టారెంట్ మూసివేసి స్నేహితురాలితో కలిసి కారులో ఇంటికి వెళ్తుండగా, వారు ప్రయాణిస్తున్న కారును ఓ ట్రక్కు బలంగా ఢీకొట్టింది. దీంతో సుప్రజ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా ఆమెతో వున్న స్నేహితురాలు తీవ్రంగా గాయపడ్డారు.సుప్రజకు భర్త, కుమారుడు ఉన్నారు. సుప్రజ ఆకస్మిక మృతితో సింహాద్రినగర్లోని ఆమె కుటుంబ సభ్యులు, బంధువుల్లో తీవ్ర విషాదం అలుముకుంది. సుప్రజ కుటుంబం సొంత గ్రామం మహబూబాబాద్ జిల్లా మరిపెడ కాగా, కొన్నేళ్ల క్రితం ఖమ్మం నగర శివార్లలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సింహాద్రి నగర్ లో స్థిరపడ్డారు.

## అంకిరెడ్డి చిట్టెమ్మకు నివాళులర్పించిన మంత్రి పొంగులేటి ఎమ్మెల్యే జారె

### మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డిని పరామర్శించిన మంత్రి పొంగులేటి

చంద్రుగొండ ప్రభాతవార్త





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రుగొండ మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాతృమూర్తి అంకిరెడ్డి చిట్టెమ్మ ఆదివారం తెల్లవారుజామున వృద్దాప్య సమస్యతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చంద్రుగొండలోని అంకిరెడ్డి కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి అంకిరెడ్డి చిట్టెమ్మ భౌతికాయానికి సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కూడా చిట్టెమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంట టీజీఐడీసీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ములకలపల్లి మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షుడు వర్సా వెంకటేశ్వర్లు, చంద్రుగొండ మండల అధ్యక్షుడు నల్లమోతు వెంకటనారాయణ, జిల్లా నాయకులు మాలోత్ భోజ్యానాయక్, సారేపల్లి శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, మండల యువజన అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, ఎండి ఫజల్ బక్షి, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, నన్నక సంపత్, రాయల రమేష్, ఎస్.కె ఇమ్రాన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతిరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొని చిట్టెమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# వెన్నవల్లి గ్రామ శివారు గుట్ట వద్ద విషాదం..

## మట్టి కింద జేసీబీ డ్రైవర్ దుర్మరణం

**కల్లూరు, అక్టోబర్ 04, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి – వెన్నవల్లి గ్రామాల మధ్య ఉన్న వెన్నవల్లి గుట్ట వద్ద విషాదకర ఘటన చోటుచేసుకుంది. గుట్ట చుట్టూ సొరంగం తరహాలో తవ్వకాలు చేపట్టిన సమయంలో ఒక్కసారిగా మట్టి కుప్పకూలడంతో అక్కడ పనిచేస్తున్న జేసీబీ డ్రైవర్ తేళ్లూరు రవి (45) మట్టిలో చిక్కుకుని దుర్మరణం చెందినట్లు స్థానికులు తెలిపారు. వెన్నవల్లి గుట్ట వద్ద గత కొన్ని నెలలుగా తవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో తవ్వకాలు కొనసాగుతున్నాయని పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసినా పట్టించుకోలేదని వారు



వాపోతున్నారు. ఈ ఘటనతో పెద్ద కోరుకొండి, వెన్నవల్లి గ్రామాల్లో విషాదం నెలకొంది. గుట్ట తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిగాయా? ప్రమాదకర పరిస్థితుల్లో పనులు కొనసాగడానికి కారణమేంటి? అనే ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. మైనింగ్ శాఖ అధికారులు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, తవ్వకాలకు సంబంధించిన అనుమతులు, భద్రతా నిబంధనల అమలు, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. అయితే, అధికారులపై ముడుపుల ఆరోపణలు లేదా వ్యక్తిగత ప్రయోజనాల ఆరోపణలకు ప్రస్తుతం స్వతంత్ర నిర్ధారణ అవసరం ఉంది. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు, గుట్ట యజమానుల వివరణ వెలువడాల్సి ఉంది. జేసీబీ డ్రైవర్ మృతికి బాధ్యులెవరు? ప్రమాదకర తవ్వకాలకు అనుమతులు ఎలా వచ్చాయి? అధికారులు ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోలేకపోయారు? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. వెన్నవల్లి గుట్ట ఘటనపై అధికారుల పూర్తి స్థాయి విచారణతోనే వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# బొగ్గు టిప్పరు పాల వాహనం ఢీ : ఒకరికి తీవ్ర గాయాలు

## వేగ నియంత్రికలు లేకపోవడంతో ఎంతోమంది బలి గుంతను పూడ్చకుండా చోద్యం చూస్తున్న హైవే అధికారులు

**పెనుబల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని లంకాసాగర్ క్రాస్ రోడ్





వద్ద ఆదివారం హైవే అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదం జరిగింది. కొత్తగూడెం నుండి సత్తుపల్లి కి బొగ్గులోడు కోసం వెళ్తున్న టిప్పర్ సత్తుపల్లి నుండి ఖమ్మం వైపు వెళ్తున్న డీసీఎం పాల వ్యాను ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో రెండు వాహనాలు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయ్యాయి. పాలవ్యాన్ కి చెందిన క్లీనర్ కోటిరెడ్డి. వెంకటరెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ప్రైవేట్ అంబులెన్సు లో పెనుబల్లి వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. ఇలాంటి అనేక ప్రమాదాలకు ప్రధాన కారణం ప్రమాదం జరిగిన స్థలంలో రోడ్డుపై ఉన్న పెద్ద గుంతను తప్పించబోయి ఎడమవైపున వెళ్లాల్సిన టిప్పర్ కుడివైపుకు రావడంతో కుడివైపున ప్రయాణించాల్సిన పాల వాహనం ఎడమవైపుకు వెళ్లడంతో రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ గుంత వలన ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయని, అనేకమంది ప్రాణాలు కోల్పోయారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. లంకాసాగర్ క్రాస్ రోడ్ వద్ద వేగ నియంత్రికలను ఏర్పాటు చేసి, గుంతను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు పరిసర గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. సంఘటనా స్థలానికి వి ఎం బంజర్ ఎస్ఐ షాకీర్ సంఘటన స్థలానికి చేరుకొని క్రేన్ సహాయంతో ప్రధాన రహదారిపై



ఉన్న ఢీకొన్న వాహనాలను తొలగించి ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా క్లియర్ చేశారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షాకీర్ తెలిపారు.

# ఆంధ్రా నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత

**పెనుబల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

: ఆంధ్ర కొవ్వూరు నుండి తెలంగాణలోని పలు ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని మండల పరిధిలోని ముతగాడు సీతారామపురం గ్రామాల మధ్య నేషనల్ హైవే 30 మీద ప్రయాణిస్తున్న అక్రమ ఇసుక రవాణా లారీని మందిర్ ఏ ఎస్ ఐ శ్రీనివాసరావు తమ సిబ్బందితో కలిసి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ గిబి07గి9779ను తనిఖీ చేసి పట్టుకున్నారు. లారీ డ్రైవర్ మాద్రి. సైదులు పరారయ్యాడు. లారీ యజమాని ఐతగోని



లక్ష్మయ్య ను అదుపులోకి తీసుకున్నారు. లారీలో సుమారు 38 టన్నుల ఇసుక, విలువ రూ. 45,600/ ఉండగా, పంచుల సమక్షంలో లారీ మరియు ఇసుకను స్వాధీనం ఎలాంటి చెల్లుబాటు అయ్యే అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్‌లోని కోవ్వూరు నుండి తెలంగాణకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని ఎస్ఎస్ శ్రీనివాసరావు ఏఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, తి2 ఐతగోని లక్ష్మయ్యను రిమాండ్‌కు తరలించి సత్తుపల్లి సబ్ జైలుకు పంపినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

# వికలాంగుడిని ఆప్యాయంగా పలుకరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్

**తల్లాడ అక్టోబర్ 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పినపాక గ్రామానికి చెందిన ఓ వికలాంగుడిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ ఆప్యాయంగా పలకరించారు పేదలకు పట్టాలు పంపిణీ చేసిన అనంతరం తిరిగి వెళుతుండగా వేదిక పక్కనే ఉన్న వికలాంగుడిని పలకరించగా తనకు ఎలక్ట్రానిక్ బైక్ కావాలని గతంలో విన్నవించగా గతంలో నన్ను ఎలక్ట్రానిక్ బైక్ కావాలని అడిగిన విషయం గుర్తుందని త్వరలోనే ఇప్పిస్తానని



భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఉప సర్పంచ్ సర్వనేని స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు




# పేకాట స్థావరంపై పోలీస్‌ల దాడి

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:**

మండలంలో చట్టవ్యతిరేకంగా పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీస్‌లు దాడి చేసి కేసు నమోదు చేశారు. ఎసఐ యయాతి రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కన్నాయిగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్‌లు దాడి చేయగా ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి రూ.7200ల నగదు, 7 మోటర్ సైకిల్స్, 6 సెల్‌ఫోన్స్ స్వాధీనం చేసుకోగా మరికొంత మంది పరారీలో ఉన్నారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసఐ తెలిపారు.

# బిల్లుపాడు లో జక్కంపూడి కిషోర్ జన్మదిన వేడుకలు



**తల్లాడ అక్టోబర్ 4 ప్రభాత వార్త**

మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామాలు దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు కిషోర్ జన్మదిన వేడుకలు సందర్భంగా ముగ్గురు సర్పంచులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు కృష్ణమూర్తి విగ్రహం వద్ద సర్పంచులు ఏ కృష్ణవేణి దీవె లా వెంకటేశ్వరరావు తోట రామారావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు ఈ కార్యక్రమంలో సామినేని రామఅప్పారావు డాక్టర్ రామకృష్ణ ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారులకు ఇబ్బంది లేకుండా నిర్మాణాలు చేయండి

**తల్లాడ అక్టోబర్ 4 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో చేపడుతున్న భవన నిర్మాణ పనులు క్రీడాకారులకు ఇబ్బంది లేకుండా చూడాలని క్రీడాకారులు పాలకవర్గానికి విజ్ఞప్తి చేశారు ఎన్నో ఏళ్ల నుండి క్రీడాకారులు వాలీబాల్ ఆడుతున్నారని గుర్తు చేశారు గతంలో క్రీడా ప్రాంగణం పక్కన జిమ్ము ఉండేదని వాలీబాల్ క్రీడా నిర్వాహకులు ధారావత్ కృష్ణ ఉపేందర్ ఒక్క సైదులు షేక్ మహారాజ్ ఆరోపించారు

# ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహం గ్రిల్స్ ఏర్పాటుకు వనమా వాసు లక్ష ఆర్థిక సాయం



**తల్లాడ అక్టోబర్ 4 ప్రభాతవార్త**

తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి మధిరకు చెందిన టిడిపి నాయకుడు ప్రముఖ వ్యాపారి అయినా వనమా వాసు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు ఆదివారం రింగ్ రోడ్ సెంటర్లో ప్రారంభానికి సిద్ధంగా ఉండటంతో విగ్రహం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు కు టిడిపి వీర విధేయుడుగా ఉన్న వనమ వాసు ఎన్టీఆర్ పై ఉన్న అభిమానంతో లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు కరుణాకర్ కేతినేనిహరీష్ కూచిపూడి వెంకటేశ్వర్లు నల్లమోతు సత్యనారాయణ కొమ్మినేని రామయ్య నున్న తారక రామారావు కొమ్మినేని సత్యనారాయణ నారపోగు ప్రసాద్ ధూపాటి భజరాజు బి మల్లారెడ్డి మొక్క కృష్ణార్జునరావ్ నరపోగు రమేష్ చల్ల నాగయ్య పాల్గొన్నారు

## పితృపక్షాల్లో భద్రాద్రి గోదావరికి దివ్యహారతి



**భద్రాచలం, అక్టోబర్ 4(ప్రభాతవార్త):**

పితృముక్తి క్షేత్రమైన భద్రాచలంలో మహాలయ పితృపక్షాల సందర్భంగా గోదావరి నదికి ఆదివారం దివ్యహారతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భద్రాద్రి బ్రాహ్మణ పురోహితుల సంఘం ఆధ్వర్యంలో గోదావరి కరకట్ట వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీరామనామ స్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్ మాట్లాడుతూ.. శ్రీ సీతారామచంద్రస్వామి కొలువైన భద్రాచలంలో గోదావరి మాతకు నదీహారతి నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేశ, విదేశాల నుంచి భద్రాచలానికి వచ్చే భక్తులు నదీహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముందుగా గోదావరి హారతి విశేషాలను భక్తులకు వివరించి గణపతి పూజ నిర్వహించారు. అనంతరం ˘జై శ్రీరామ్ఙ అలంకరణలో 108 ప్రమిదలతో దీపోత్సవం నిర్వహించి గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చన చేశారు. పురోహితుల శ్రీరామ అష్టోత్తర పఠనం మధ్య భక్తులు ˘ఓం శ్రీరామాయ నమఃఙ అంటూ 108 సార్లు శ్రీరామనామ భజన చేశారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామివారికి 12 సార్లు హారతి సమర్పించి, గోదావరి నదికి 21 సార్లు హారతి ఇచ్చారు. లోకకళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని రవికుమార్ కోరారు. తెలుగు రాష్ట్రాలు అన్ని రంగాల్లో సస్యశ్యామలం కావాలని గోదావరి మాతను ప్రార్థిస్తూ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాంతి మంత్ర పఠనం చేశారు. రామవజ్జల రవికుమార్, సత్యనారాయణరెడ్డి, రామకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యప్రసాద్ శర్మ, వీరభద్ర శర్మ, రామాచార్యులు, తేజ శర్మ, చంద్రశేఖర్ శర్మ, తిరుపతిరావు, శివ తదితరులు హారతులు సమర్పించగా మహిళా భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలయంలో ఘనంగా సుదర్శన హోమం



**యాదగిరిగుట్ట అక్టోబర్ 04 (ప్రభాతవార్త )**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ౹నర సింహస్వామి దేవస్థానంలో ఆది వారం స్వామి అమ్మ వార్ల ప్రత్యేక పూజలతో పాటు స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణాన్ని ఆలయ అర్చ కులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామి అమ్మ వార్లకు ఉదయం పంచామృ తాలతో అభిషేకించి పట్టు వస్త్రా లను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శోభాయ మానంగా అలంకారం చేశారు. అలాగే స్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింప చేసి నిత్య కళ్యాణాన్ని నిర్వహిం చారు. అనంతరం సువర్ణ పుష్పార్చన గావించారు. అనం తరం స్వామి అమ్మ వార్లకు సుదర్శన హోమాన్ని నిర్వహిం చారు. ఈ పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజలో హాజరైన భక్తులకు స్వామి అమ్మవార్ల తీర్థప్రసా దాలను ఇవ్వడం చేశారు. దర్శనానికి వచ్చిన భక్తులు కొండకిందగల విష్ణు పుష్క రణిలో పుణ్య స్థానాలు ఆచ రించి స్వామివారి మెట్ల దారిలో వెళ్లి దర్శనం చేసుకు న్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధానా ర్చకులు కాండూరి వెంకటాచా ర్యులు, సురేంద్ర ఆచార్యులు, శ్రీధరా చార్యులు, మంగళగిరి నరసింహమూర్తి, శ్రీనాథ చార్యులు, ఆలయ అధికా రులు సురేందర్ రెడ్డి, వాసం వెంకటేశు, నాగరాజు, మాటూరి వెంకటేశు తదిత రులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 4)**

దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రగళ్లపల్లి గ్రామం పంచాయతీలో గల కె.వీరభద్రపురం గ్రామంలో డి సి ఎం ఎస్ ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రగళ్లపల్లి సర్పంచ్ తుర్రం నవీన్ ఆదివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ జిల్లా మేనేజర్ ఎస్ రవి పాల్గొని మాట్లాడుతూ మండలంలో కోతకు వచ్చినటువంటి ధాన్యం కలిగిన రైతులు కొనుగోలు కేంద్రనికి ధాన్యం తీసుకొని వచ్చే ముందు తేమ శేతం 17 కంటే తక్కువగా ఉండాలని తమతో పాటు ఆధార్ కార్డు పట్టా పాసుబుక్ బ్యాంకు పాసుబుక్ ల జిరాక్స్ లతో మీ గ్రామం క్లస్టర్ ఏ ఈ ఓ నుండి టోకెన్ తెచ్చువలసిందిగా తెలిపారు అలాగే ప్రభుత్వం ముందుగా తెలిపిన 7 సన్న రకాల వడ్లకు మాత్రమే 2,461తో పాటు 500.. బోనస్ వస్తుంది అని మిగిలిన వాటిని సాధారణ రకాలుగా ఎం ఎస్ పి 2,441 రూపాయలు వస్తుంది అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఆదివిష్ణు గ్రామస్తులు ఉప్పు అశోక్ అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం-చర్ల ప్రధాన రహదారి పునర్నిర్మాణం చేపట్టాలి

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 4)**



భద్రాచలం-చర్ల ప్రధాన రహదారి పై ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ రహదారిని పూర్తిస్థాయిలో పునర్నిర్మించి ప్రజలకు సురక్షితమైన సౌకర్యవంతమైన రవాణా మార్గాన్ని కల్పించాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు రావులపల్లి పృద్వి ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రహదారి సమస్య పరిష్కారంపై ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సమస్యపై భద్రాచలం-చర్ల ప్రాంతానికి చెందిన చదువుకున్న యువత ప్రజలు ఆలోచించి తమ అభిప్రాయాలను ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తం చేయాలని విజ్ఞప్తి చేశారు భద్రాచలం డివిజన్ అభివృద్ధి ముఖ్యంగా ప్రధాన రహదారి పూర్తిస్థాయి పునర్నిర్మాణం కోసం ప్రజలు బలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన కోరారు రహదారి పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందే వరకు ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించాలని ఈ ప్రాంత ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 4)**

దుమ్ముగూడెం మండలంలోని పలు కుటుంబాలను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ఆదివారం పరామర్శించారు మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొయ్యలమూడి కోటేశ్వరరావు మాతృమూర్తి వెంకటరత్నం అనారోగ్యంతో మృతి చెందింది మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులర్పించారు వారి కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు అలాగే మారేడుబాక గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కురసం భద్రమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు మంచినీటి సమస్య ఎమ్మెల్యే దృష్టికి.. మండలంలోని పాత మారేడుబాక గ్రామంలో మంచినీటి సమస్య ఉందని మిషన్ భగీరథ ద్వారా మంచినీరు సరిగా అందటం లేదని పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మిషన్ భగీరథ డి ఈ ని చరవాణి ద్వారా సంప్రదించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజారి సూర్యచంద్రరావు వీరమాచినేని సునీల్ మోతుక్కూరి శ్రీకాంత్ పాల్గొన్నారు




## విజయవంతమైన వైద్య శిబిరం




**సారపాక, ప్రభాతవార్త:**

సారపాక మసీద్ రోడ్డులోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర-సారపాక ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించారు. ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీసీ యూనిట్ హెడ్ శైలేందర్ కుమార్ సింగ్, శ్యామ్ కిరణ్, సర్పంచ్ కిషోర్ నాయక్, ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్, పాకాల దుర్గాప్రసాద్ లు హాజరయ్యారు . ఈ సందర్భంగా సర్పంచ్ కిషోర్ నాయక్ మాట్లాడుతూ.. నూతన పాలకవర్గం ఏర్పడిన అనంతరం సారపాకలో తొలిసారిగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఈవో రవి, గ్రామస్తులు రోటరీ సభ్యులు, ఐటిసి సభ్యులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో గోమాంసం అమ్ముతున్న వ్యక్తులు

### రెవెన్యూ పోలీస్ సంయుక్త దాడుల్లో గోమాంసం స్వాధీనం



**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 4)**

గో మాంసం అమ్ముతున్నారనే సమాచారం మేరకు దుమ్ముగూడెం రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ ఆదివారం సంయుక్త దాడులు నిర్వహించి గోమాంసం అమ్ముతున్న విక్రయదారులను గోమాంసాన్ని స్వాధీన పరుచుకున్నారు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సీఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం గ్రామం సమీపంలో అక్రమంగా గోమాంసం అమ్ముతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు దీనిపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఈ దాడుల్లో గిర్దావర్ నరసింహారావు వీఆర్ఏ ఈశ్వర్ పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు కఠిన చర్యలు తీసుకుంటాం.. గోవులను అక్రమంగా తరలించినా గోమాంసం విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ సిఐ వెంకటప్పయ్యలు హెచ్చరించారు ఎవరైనా వ్యక్తులు గోవులను తరలించిన గోమాంసం విక్రయించిన సమాచారం అందించాలని తహసిల్దార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# ఇళ్లున్నా.. హక్కు పత్రాలు లేవు!

### సింగరేణి కార్మికులు, పేదల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి.. మంత్రి పొంగులేటికి ఐఎన్‌టీయూసీ వినతి



**రుద్రంపూర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నా.. సొంతింటిపై చట్టబద్ధమైన హక్కు లేకపోవడంతో వేలాది కుటుంబాలు అవస్థలు పడుతున్నాయని ఐఎన్‌టీయూసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం, రుద్రంపూర్, గౌతంపూర్, రామవరం, త్రీ ఇంక్లైన్, ఫోర్ ఇంక్లైన్, ధన్‌బాద్ ప్రాంతాల్లో నివసిస్తున్న సింగరేణి కార్మికులు, పేద ప్రజలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ చేసి పట్టాలు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. దశాబ్దాల క్రితమే ఇళ్లు నిర్మించుకున్నప్పటికీ మున్సిపాలిటీ, పంచాయతీల నుంచి ఇంటి నంబర్లు లేకపోవడంతో వాటిని విక్రయించుకోలేక, బ్యాంకు రుణాలు పొందలేక, ప్రభుత్వ గృహ పథకాల ప్రయోజనం పొందలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 1/70 చట్ట పరిధి పేరుతో అభివృద్ధికి దూరం..జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ ఆయా ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని ఐఎన్‌టీయూసీ నాయకులు మంత్రికి వివరించారు. సింగరేణి, రెవెన్యూ భూముల సరిహద్దులను సమీక్షించి క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మిక కుటుంబాలకు నివాసం కోసం ఇల్లు లేదా 250 గజాల స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన నిరుపేద కుటుంబాలను గుర్తించి నిబంధనల ప్రకారం శాశ్వత పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ, సింగరేణి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు, మల్లారపు కొమురయ్య, పరమేష్ యాదవ్, సుబ్రమణ్యం, లగ్గాల అజయ్, వినోద్, మహేష్, రాము, కల్లూరి సంపత్, ప్రణయ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ, పోడు భూ సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి పొంగులేటికి మాజీ ఎంపీపీ భూక్య సోనా వినతి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త** మండలంలోని రెవెన్యూ, పోడు భూ సమస్యలను పరిష్కరించి అర్హులైన సాగుదారులకు పట్టాలు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ భూక్య సోనా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. రేగళ్లలో జరిగిన కాంగ్రెస్ సమావేశానికి హాజరైన మంత్రిని కలిసి సమస్యలను వివరించారు. రేగళ్ల, మైలారం, బంగారుచెలక, సీతారాంపురం, అనిశెట్టిపల్లి, కారుకొండ, లోతువాగు ప్రాంతాల్లోని రెవెన్యూ, పోడు భూములకు అర్హులైన సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. అలాగే కొత్తూరు గ్రామానికి రోడ్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హరిచంద్, హేమ్లు, రామకోటి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేట బ్రిడ్జి వద్ద డైవర్షన్ ఏర్పాటు చేయాలి

### రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి.. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



**ములకలపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** పాల్వంచ నుంచి దమ్మపేట, మందలపల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారిపై రాజుపేట వద్ద బ్రిడ్జి కూలి పోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తాటి వెంకటేశ్వర్లు అన్నారు. ములకలపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. రాజుపేట బ్రిడ్జి కూలిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, వాహనదారుల సౌకర్యార్థం వెంటనే సైడ్ డైవర్షన్ ఏర్పాటు చేయాలని తాటి వెంకటేశ్వర్లు సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రమాదాల నివారణకు అవసరమైన హెచ్చరిక బోర్డులు, భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా కూలిపోయిన బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం చూపేందుకు నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులను కోరారు. ప్రజలకు రాకపోకల ఇబ్బందులు లేకుండా తాత్కాలిక డైవర్షన్‌తో పాటు శాశ్వత బ్రిడ్జి నిర్మాణంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

# పాండవుల గుట్ట అభివృద్ధికి ఎమ్మెల్యే జారే శ్రీకారం



### పురాతన కట్టడాల పరిరక్షణతో పాటు పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి చర్యలు

**ములకలపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ములకలపల్లి మండలం నల్లముడి గ్రామంలోని పురాతన, చారిత్రక క్షేత్రమైన పాండవుల గుట్ట అభివృద్ధిపై అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. ఆదివారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ ఎమ్మెల్యే సోదరులు సత్యనారాయణ కర్మ ఆధ్వర్యంలో వచ్చిన ప్రత్యేక ప్రతినిధుల బృందంతో కలిసి ఆయన పాండవుల గుట్టను సందర్శించి, ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గుట్టపై ఉన్న పురాతన ఆలయాలు, చారిత్రక నిర్మాణాలను ప్రత్యేక ప్రతినిధుల బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. పాండవుల గుట్టకు ఉన్న ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యతను గుర్తించి, ఇక్కడి పురాతన సంపదను పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ఈ ప్రాంత విశిష్టతను ప్రజలకు తెలియజేసేలా అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. పాండవుల గుట్టకు పూర్వవైభవం తీసుకువచ్చేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక ప్రాధాన్యతతో పాటు ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారంతో పురాతన కట్టడాలను సంరక్షించి, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ చారిత్రక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కడుపునొప్పితో మనస్తాపం.. ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**ప్యాల్వంచ రూరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. తీవ్ర కడుపునొప్పితో గత మూడు నెలలుగా బాధపడుతున్న ఓ ఇంటర్ విద్యార్థిని మనస్తాపానికి గురై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు సత్యనారాయణపురం గ్రామానికి చెందిన జీవరాజు కుమార్తె శెట్టి రూపశ్రీ దుర్గ (16) కొత్తగూడెంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. గత మూడు నెలలుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ పాల్వంచ, కొత్తగూడెంలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నప్పటికీ ఆరోగ్యం మెరుగుపడలేదు. శుక్రవారం (అక్టోబర్ 3) మధ్యాహ్నం తండ్రికి భోజనం పెట్టిన అనంతరం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గదికి లోపల నుంచి తలుపు వేసుకుని ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుంది. సాయంత్రం కుటుంబ సభ్యులు పిలిచినా స్పందించకపోవడంతో అనుమానం వచ్చి కిటికీ అద్దం పగులగొట్టి లోపలికి వెళ్లగా ఆమె ఉరివేసుకుని కనిపించింది. వెంటనే కిందకు దించి స్థానిక ఆర్ఎంపీ వైద్యుడిని పిలవగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కుమార్తె మరణంపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని, తీవ్ర కడుపునొప్పితో మనస్తాపానికి గురై క్షణికావేశంలో ఈ చర్యకు పాల్పడిందని తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పాల్వంచ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సింగరేణిలో చెస్ పోటీలు ప్రారంభం



**రుద్రంపూర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంటల్ చెస్ పోటీలు ఆదివారం రుద్రంపూర్‌లోని సిఈఆర్ క్లబ్‌లో ప్రారంభమయ్యాయి. ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్. వెంకటరమణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పోటీలను డీవైపీఎం జి. హరీష్, ఏఐటీయూసీ ప్రతినిధి ఎం. మధుకృష్ణ, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జి. హరీష్ మాట్లాడుతూ.. చెస్ మైండ్ గేమ్ అని, ప్రత్యర్థి ఆలోచనలు, గేమ్ ప్లాన్‌ను ముందుగానే అంచనా వేసి వ్యూహాత్మకంగా ఆడిన వారే విజేతలుగా నిలుస్తారని అన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పాల్గొని ప్రాంతీయ, కంపెనీ, కోల్ ఇండియా స్థాయి పోటీల్లో సత్తా చాటి కొత్తగూడెం ఏరియాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్ రాజశేఖర్, యూనియన్ ప్రతినిధులు, క్రీడాకారులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్బాల్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు ఎంపిక



ఖమ్మం అర్బన్, అక్టోబర్ 4(ప్రభాత వార్త )

ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 17 బాలుర ఫుట్ బాల్ ఎంపికలు స్థానిక ఖమ్మం సెడార్ వాలీ స్కూల్ నందు సీఎంఎ. పెసర ప్రభాకర్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జాయింట్ సెక్రెటరీ చిన్ని ఆధ్వర్యంలో రెండు జిల్లాల నుండి 169 మంది ప్లేయర్స్ పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఉత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించిన వారిని ఎంపిక చేసామని ఉమ్మడి జిల్లా అండర్ 17 ఫుట్బాల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బియ్యని కృష్ణయ్య, ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఎంపికల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎంఎ పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రెండు జిల్లాల్లోని వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్న మీరు ఉమ్మడి ఖమ్మం జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించి ఇదే క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రతిష్టను నిలబెట్టి జాతీయ స్థాయిలో రాణించాలని వారిని ఆశీర్వదించారు.

ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఎండి తయాబ్, పి సాయిదీక్షిత్, బి సుభాష్, డి. పునీత్, బి లక్ష్మి నాగ చరణ్, ఏ దీపక్, డి పండు, బిజాన్విర్, ఏ కార్తికేయ, బి.హేం సాత్విక్, జె. కార్తీక్, ఎం జానీ, టి వెంకటేశ్వరరావు, ఎస్ డి అయాన్ అలీ, ఎస్ భరత్, నిత్య సంతోష్, బి సుక్ దేవ్ సింగ్, పి. తనిష్కపాల్, స్టాండ్ బైలుగా వై. హిమగిరి, టి శ్రీ చరణ్, బి సుశీల్ కుమార్, టీ పూర్ణ యశ్వంత్, ఎస్.కె నిహాస్, దినేష్ సాయి ఎంపిక కాగా, ఈ టీంకు కోచులుగా పి. అరుణ్ , పాల్వంచ, సోహెల్ ఖమ్మంలు వెళ్ళనున్నారు . ఎంపికైన క్రీడాకారులు ఈనెల 11వ తేదీన ఉదయం ఖమ్మంలో రిపోర్ట్ చేయాలని ఆర్గనైజింగ్ సెక్రెటరీ బియ్యని కృష్ణయ్య తెలియజేశారు, క్రీడా ఎంపికలకు ఆతిథ్యమిచ్చిన సీడర్ వాలి పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# విలీన డివిజన్ల పేదలకు 'డబుల్' భరోసా!

**కార్పొరేటర్ శ్రావణి కృషికి మంత్రి హామీ**

**సుజాతనగర్ నాలుగు డివిజన్ల అర్హులకు ఇళ్ల కేటాయింపుపై స్పష్టత**

**తదుపరి లబ్ధిదారుల ఎంపికలో అవకాశం కల్పిస్తామని హామీ**



సుజాతనగర్, ప్రభాతవార్త

కొత్తగూడెం కార్పొరేషన్‌లో విలీనమైన సుజాతనగర్ మండలంలోని నాలుగు డివిజన్ల పేద కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుపై ఆశలు చిగురించాయి. ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో విలీన డివిజన్ల అర్హులకు చోటు కల్పించాలని 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి చేసిన విజ్ఞప్తికి రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు శ్రావణి తెలిపారు.

కొత్తగూడెం కార్పొరేషన్‌లో సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలు విలీనమై నాలుగు డివిజన్లుగా ఏర్పడ్డాయి. అయితే ఇటీవల కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో విలీన ప్రాంతాలకు చెందిన అర్హులకు అవకాశం దక్కలేదని శ్రావణి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఈ ప్రాంతంలోని పేద కుటుంబాల్లో ఆందోళన నెలకొందని వివరించారు.

**అవకాశాల్లో సమానత్వం కోసం విజ్ఞప్తి**

గతంలో సుజాతనగర్ మండలంలో ప్రభుత్వ భూమి అందుబాటులో లేకపోవడంతో సుజాతనగర్‌లో 10, గరిబోపేటలో 20 డబుల్ బెడ్రూం ఇళ్లు మాత్రమే నిర్మించారని శ్రావణి తెలిపారు. దీంతో పెద్ద సంఖ్యలో పేద కుటుంబాలు ఇప్పటికీ సొంత ఇంటికి నోచుకోలేదని పేర్కొన్నారు. కార్పొరేషన్‌లో విలీనమైన నాలుగు డివిజన్ల ప్రజలకు ఇతర డివిజన్లతో సమానంగా డబుల్ బెడ్రూం ఇళ్లతోపాటు ఇతర గృహ నిర్మాణ పథకాలలోనూ అవకాశం కల్పించాలని కోరారు.

**తదుపరి డ్రాలో చేర్చాలని డిమాండ్**

విలీన డివిజన్లలోని అర్హులైన పేదలను తదుపరి లబ్ధిదారుల ఎంపిక, డ్రాలో చేర్చేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని శ్రావణి మంత్రిని కోరారు. కార్పొరేషన్‌లో విలీనమైన ప్రాంతాలను విస్మరించకుండా ఆయా డివిజన్లలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ గృహ పథకాల ప్రయోజనం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

**అర్హులందరికీ ఇళ్లు: మంత్రి హామీ**

శ్రావణి విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి.. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. విలీన డివిజన్ల ప్రజలకు కూడా ఇతర ప్రాంతాలతో సమానంగా అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడతామని మంత్రి స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, పేదల ఇళ్ల సమస్యను తన దృష్టికి తీసుకురావడంపై కార్పొరేటర్ చింతలపూడి శ్రావణిని మంత్రి అభినందించినట్లు ఆమె తెలిపారు. మంత్రి హామీతో సుజాతనగర్ విలీన డివిజన్లలోని పేద కుటుంబాల్లో డబుల్ బెడ్రూం ఇళ్లపై ఆశలు నెలకొన్నాయి.

# ఇంటికి దింపుతానని చెప్పి.. దారిలో దారుణం!

**ఆపదను పసిగట్టి తప్పించుకున్న బాలిబాలిక భద్రతే ముఖ్యం..**

**ఘటనపై పోలీసుల దర్యాప్తునిందితుడిపై పోక్సో కేసు..**

**మరో 14 మందిపైనా కేసు**



అశ్వాపురం, ప్రభాతవార్త

ఇంటర్ చదువుతున్న 16 ఏళ్ల బాలికకు ఇంటికి చేరుకోవాలన్న ఆత్రుత.. అదే సమయంలో పరిచయస్తుడిలా కనిపించిన ఓ వృద్ధుడి మాటలు ఆమెకు నమ్మకాన్ని కలిగించాయి. ఇంటి వద్ద దింపుతానని చెప్పి బైక్‌పై ఎక్కించుకున్న అతడు కొంతదూరం వెళ్లిన తర్వాత బాలికపై లైంగిక దాడికి యత్నించిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బుడుగు బజార్‌లో కలకలం రేపింది. బాలిక కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాచలంలో ఇంటర్ చదువుతున్న బాలిక రామచంద్రాపురం బస్‌స్టాప్ వద్ద బస్సు కోసం వేచి ఉంది. అదే సమయంలో అటుగా బైక్‌పై వెళ్తున్న బుడుగు బజార్‌కు చెందిన రాయల కోటయ్య (60) బాలికను గమనించాడు. ఇంటి వద్ద దింపుతానని చెప్పి ఆమెను బైక్‌పై ఎక్కించుకున్నాడు. కొంతదూరం వెళ్లిన అనంతరం బైక్‌ను ఆపి బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ప్రమాదాన్ని పసిగట్టిన బాలిక అతడి నుంచి తప్పించుకుని అక్కడి నుంచి బయటపడింది. అనంతరం జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం.

**బాలికకు అండగా కుటుంబం**

ఊహించని ఘటనతో భయాందోళనకు గురైన బాలికకు కుటుంబ సభ్యులు అండగా నిలిచారు. బాలిక భద్రత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో నిందితుడికి సంబంధించిన మరో 14 మంది బంధువులపైనా కేసు నమోదైనట్లు తెలిసింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.




## క్యారమ్స్ విజేతలకు బహుమతులు

ఖమ్మం స్పోర్ట్స్, అక్టోబర్ 4(ప్రభాతవార్త):

జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో, మేథాన్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్, ఫ్రెండ్స్ క్యారమ్స్ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. పురుషుల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పోటీ పడ్డారు. ముగింపు కార్యక్రమానికి సుడా చైర్మన్ గెల్లు ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యారమ్స్ వంటి ఇండోర్ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. సింగిల్స్ విభాగంలో ఖమ్మంకు చెందిన కందుల సాయికృష్ణ ప్రథమ బహుమతి సాధించారు. ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు కూడా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ కార్యదర్శి మోతుకూరి నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి గంగిశెట్టి వెంకటేశ్వర్లు, క్లబ్ కమిటీ సభ్యులు వి.చందర్‌రావు, పొట్ల రోహిత్, వి.శ్రీకాంత్, వేములూరి నాగరాజు, పి.ప్రభాకర్, పువ్విక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ తైక్వాండో ఎంపికలు విజయవంతం

**ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 120 మంది క్రీడాకారుల ప్రతిభ**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:

కొత్తగూడెంలోని సీఈఆర్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి తైక్వాండో ఎంపిక పోటీలు విజయవంతంగా ముగిశాయి. అండర్14 బాలురు, బాలికలు, అండర్17 బాలురు, అండర్19 బాలురు, బాలికల విభాగాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన సుమారు 120 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బావ్ సింగ్, జిల్లా తైక్వాండో సెక్రటరీ ఎల్. రమేష్ కుమార్, జిల్లా తైక్వాండో అధ్యక్షుడు ఎం.డి. మక్బుల్ హుస్సేన్ అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి ఖమ్మం జిల్లా కీర్తిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మంజీలాల్, లక్ష్మణ్, సమీయుద్దీన్, మల్లేష్, యాకుబ్ పాషా, రవికిరణ్, రమేష్, దుర్గాప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి కొత్వాల దంపతుల సన్మానం

**లక్ష్మీదేవిపల్లి పర్యటనలో ఘనస్వాగతం**

పాల్వంచ టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు, పాతపాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు ఘనంగా సన్మానించారు. ఆదివారం కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశానికి మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం కొత్వాల శ్రీనివాసరావు, విమలాదేవి దంపతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శాలువాతో సత్కరించి సన్మానించారు.

## గెట్టు తగాదాతో వ్యక్తిపై దాడి

కొత్తగూడెం టౌన్ , అక్టోబర్ 04:

రూప్లతండా గ్రామపంచాయతీ పరిధిలో గెట్టు తగాదా విషయంలో ఒక వ్యక్తిపై పది మంది మూకుమ్మడిగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన జరిగింది.గ్రామానికి చెందిన సునావత్ రమేష్ తండ్రి భావ్ సింగ్ కు తన పొలం పక్కనే ఉన్న సునావత్ రవి తండ్రి భోజ్యా కుటుంబానికి మధ్య గెట్టు విషయంలో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం రవి తండ్రి భోజ్యా, దేవుజ్యా, రాంజా, మీట్యా, దేవేందర్, చింటూ, బిచిలి, జ్యోతి, కాంతి, లక్ష్మి అందరూ కలిసి రమేష్ పై మూకుమ్మడిగా దాడి చేశారు బాధితులు తెలిపారు.

# ఎన్టీఆర్ కాలనీవాసులకు డిప్యూటీ సీఎం హామీ

ఎర్రుపాలెం అక్టోబర్ 4 ప్రభాతవార్త

తాము నివసిస్తున్న ప్రాంతంలో కనీస సౌకర్యాలు లేవని కోరుకుంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలిసిన గ్రామస్తులకు నిధుల కేటాయింపుతో అభివృద్ధి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎరుపాలెం మండలంలో అభివృద్ధి పనుల భూమి పూజల కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ క్రమంలో ఎర్రుపాలెం మండల కేంద్రంలో కార్యక్రమాలలో పాల్గొన్న ఆయనకు తమ ఆవేదనను వ్యక్తం చేసేందుకు ఎన్టీఆర్ కాలనీవాసులు రోడ్డుపై బైఠాయించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న నాయకులు డిప్యూటీ సీఎం కు సమాచారం అందించారు. రేమిడిచర్లకు



వెళ్లే క్రమంలో గ్రామస్తుల వద్దకు స్వయంగా కాన్వాయ్ ని ఆపిన డిప్యూటీ సీఎం కాలనీవాసులతో కలిసి వారి నివాస ప్రాంతానికి వెళ్లి స్వయంగా పరిశీలించారు. ప్రజలు వెల్లడించిన తాగునీటి సమస్య విద్యుత్ సమస్య డ్రైనేజీ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఆయన అవసరమైన చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. తక్షణమే కాలనీవాసుల సమస్యలపై



నివేదికను అందజేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు. సుదీర్ఘకాలంగా తమ గోడును పట్టించుకున్న వారు లేకుండా పోయారని డిప్యూటీ సీఎం స్వయంగా తమ సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వడం పట్ల ఎన్టీఆర్ కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం.. మరిపెడ యువతి మృతి

మరిపెడ,అక్టోబర్4,ప్రభాతవార్త:



అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి చెందిన దారం సుప్రియ (29) మృతిచెందారు. అమెరికాలోని మిస్సోరి రాష్ట్రంలో హైవే61 డిట్రిచ్ రోడ్డుపై శనివారం రాత్రి ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మరిపెడకు చెందిన దారం శ్రీను, జ్యోతి దంపతుల పెద్ద కుమార్తె సుప్రియకు ఐదేళ్ల క్రితం మహబూబాబాద్‌కు చెందిన రంజిత్‌తో వివాహమైంది. రంజిత్ అమెరికాలోని మిస్సోరిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండటంతో సుప్రియ కూడా భర్తతో కలిసి అక్కడే నివసిస్తోంది.వీరికి మూడేళ్ల కుమారుడు ఉన్నాడు.సుప్రియ తన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎన్ఆర్ఐ స్నేహితురాలితో కలిసి మిస్సోరిలో రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి రెస్టారెంట్‌లో పని ముగించుకుని ఇద్దరూ కారులో ఇంటికి బయలుదేరారు.హైవే61 డిట్రిచ్ రోడ్డుపై వారు ప్రయాణిస్తున్న కారును ట్రక్కు ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది.ఈ ఘటనలో సుప్రియ అక్కడికక్కడే మృతిచెందగా, ఆమె స్నేహితురాలు తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.సుప్రియ మృతితో ఆమె స్వగ్రామం మరిపెడతో పాటు అత్తింటి ప్రాంతమైన మహబూబాబాద్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్న వయసులోనే మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చి మహబూబాబాద్ జిల్లాలోనే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## హై లెవల్ వంతెనపై మృత్యుశకటంలా మారిన గుంత..!

- నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు - ప్రజాప్రతినిధులు
- వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్

దేవరుప్పుల, అక్టోబరు 4 ప్రభాతవార్త :





దేవరుప్పుల మండలకేంద్రంలోని వాగుపైఉన్న హైలెవెల్ వంతెన మొదటిభాగంలో ఏర్పడినగుంత రోజురోజుకు ప్రమాదకరంగా మారుతోంది. గుంతఏర్పడి నెలలు గడుస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రాణాలు పోతేనే అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకుంటారా..? అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈమార్గంలో గుంతకారణంగా తీవ్రఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అది మృత్యు శకటంలా మారిందని, రాత్రివేళల్లో ప్రమాదాల బారినపడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. ప్రజలభద్రత, ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి వంతెనపై ఉన్న గుంతనుపూడ్చి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను పరిష్కరించకపోతే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు ఈసందర్భంగా హెచ్చరించారు.

## జర్నలిస్ట్ ఖాదర్ బాబా సతీమణి ఉష మృతి... సంతాపం తెలిపిన ఎమ్మెల్యే....

సత్తుపల్లి అక్టోబర్ 4 ప్రభాతవార్త



సత్తుపల్లి సీనియర్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యు జె (ఐ జె యు) రాష్ట్ర నాయకులు షేక్ ఖాదర్ బాబా సతీమణి జక్కుల ఉష (45) ఆదివారం రాత్రి మృతి చెందారు. హైదరాబాదులోని ప్రైవేట్ వైద్యశాలలో గత కొన్ని రోజుల నుంచి చికిత్స పొందుతున్న ఉష ఆదివారం రాత్రి మృతి చెందడం జరిగింది. సత్తుపల్లి పట్టణంలో అంగన్వాడి టీచర్ గా పనిచేస్తున్న ఉష మృతి పట్ల అంగన్వాడి శాఖలోని సూపర్వైజర్స్, తోటిటీచర్లు, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సత్తుపల్లి సీనియర్ జర్నలిస్ట్ ఖాదర్ బాబా సతీమణి ఉష మృతి చెందిన వార్త పట్ల ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

### సంతాపం తెలిపిన జర్నలిస్ట్ లు....

జర్నలిస్ట్ ఖాదర్ బాబా సతీమణి ఉష ఆకస్మిక మరణం పట్ల సత్తుపల్లి పట్టణంలోని జర్నలిస్టులు సైబుద్దీన్, చక్రపు శ్రీమూర్తులు, బి.వి.రామారావు, నిమ్మగడ్డ శ్రీకాంత్, గురవయ్య, సురేష్, పలువురు జర్నలిస్టు లు సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## 18 రోజులుగా మృత్యువుతో పోరాడి మృత్యుఒడిలోకి బాలుడు నిఖిల్

### కుటుంబంలో ముగ్గురు మృతితో తీవ్ర విషాదం

నేలకొండపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:

పిల్లలతో కలుపు మందు తాగించి తాను తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన లో తండ్రి, కూతురు మృతి చెందగా కుమారుడు నిఖిల్ 18 రోజులుగా మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచి మృత్యుఒడిలోకి చేరాడు.



ఘటన ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం గ్రామానికి చెందిన పుసులూరి శ్రీనివాస్ (44) గత నెల 16 వ తేదిన అప్పుల భారం తట్టుకోలేక ఏపీ లోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం లోని గండ్రాయి లో కలుపు మందు పిల్లలకు తాగించి తాను కూడ తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన లో అదే రోజు తండ్రి శ్రీనివాస్ కూడ తాగి ఆత్మహత్య చేసుకున్న కొద్దిసేపటికి అదే రోజు శ్రీనివాస్, కుమార్తె లాస్య (14) మృతి చెందిన విషయం విదితమే. కలుపు మందు తాగిన ఘటన లో కుమారుడు నిఖిల్ (11) ప్రాణాలతో కొట్టుమిట్టాడుతూ హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నాడు. గత రెండు రోజుల క్రితం పరిస్థితి విషమించటంతో ఖమ్మం లోని ప్రైవేట్ హస్పిటల్ కు తీసుకొచ్చారు. చికిత్స పొందుతూ మృత్యువు తో పోరాడి ఆదివారం మృతి చెందాడు. రోదనలు, ఆర్తనాథాలతో విషాదచాయలు అలుముకున్నాయి. పెద్ద సంఖ్యలో బాలుడు అంత్యక్రియలు కన్నీటి సంద్రం నడుమ నిర్వహించారు. ముగ్గురు కోల్పోయిన శ్రీనివాస్ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.




## డెంగ్యూ వ్యాధి పై కళా జాత ప్రదర్శన ఆకట్టుకున్న లంకా కొండయ్య పాత్ర



మధిర అక్టోబర్ 4 ప్రభాతవార్త

జిల్లాలో ప్రబలుతున్న డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సామాజిక కార్యకర్త వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగి లంకా కొండయ్య ఆధ్వర్యంలో ఆదివారం కళాజాత ప్రదర్శన నిర్వహించారు. మార్నింగ్ వాక్ లో పట్టణంలోని టీవీఎం స్కూల్ నందు ప్రజా సమూహం లో సీజనల్ వ్యాధు లు అవగాహన లో భాగంగా డెంగ్యూ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం హెల్త్ సూపర్ వైజర్ జానపద కళాకారులూ లంకా కొండయ్య వినూత్నంగా గారడీ కళా రూపంలో డెంగ్యూ వ్యాధి పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం డెంగ్యూ వ్యాధి ప్రభలే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజలు చాలా జాగ్రత్త లు పాటించాలని కోరారు. దోమలు నివారణ లో అందరూ భాగస్వాములై పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. కళాజాత ప్రదర్శనలతో వైద్య ఆరోగ్యశాఖ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా కొండ య్యను ఆయన బృందాన్ని ప్రజలు అభినందించారు.

## నాలుగు కొత్త పుస్తకాల పరిచయం సమ్మేళనం సభికులను ఆకట్టుకున్న కొత్తపల్లి కృష్ణారావు



కామేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :

వికాస వేదిక సాహిత్య సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో విశ్రాంత రసాయన శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ కాసర్ల రంగారావు కలం నుండి జాలువారిన (4) పుస్తకాల పరిచయ కార్యక్రమం ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది.ఈ సభా కార్యక్రమం ప్రముఖ కవి వికాస వేదిక గౌరవాధ్యక్షు డు బుక్కా సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు నంది అవార్డు గ్రహీత సాధనాల వేంకట స్వామినాయుడు భాష్పాంజలి నానోల పుస్తకాన్ని, తెలుగు వెలుగులు.. గ్రంథాన్ని ప్రముఖ కవి తెలుగు అధ్యాపకుడు డాక్టర్ అమ్మిన శ్రీనివాస రాజు,ఊర్వశి తో సంభాషణలు.. పుస్తకాన్ని అవధానం రఘు కుమార్, "అక్షర శిల్పాలు" అనే పుస్తకాన్ని ప్రముఖ కవి, పాత్రికేయుడు నల్లమోతు తిరుమల సమీక్షించారు. ఈ సభా వేదిక లో వికాస వేదిక ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, యడవల్లి శైలజ, తిరునగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.అనంతరం జరిగిన కవి సమ్మేళనం లో కొత్తపల్లి కృష్ణారావు "ఋతువులు ఘోషిస్తున్నా యి" అన్న కవిత వినిపించి సభికులను ఆకట్టుకోవడం జరిగింది.ఇంకా ఈ కవి సమ్మేళనం లో మధుశ్రీ, మలిశెట్టి కృష్ణ మూర్తి, గరిడేపల్లి శోభనాద్రి, మందుల వీరభద్రం, రెంటాల చిన హుస్సేన్, అంగోతు జయవాసు, వల్లభోజు నరసింహాచారి, సిహెచ్ వీరబాబు,రెళ్ల శ్రీనివాస్ తమ కవితలను వినిపించి కవులను, సభికులను ఆకట్టుకోవడం జరిగింది.

వార్త



# రైతాంగాన్ని కాపాడేందుకు.. ఐక్య పోరాటాలు

## కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా రైతులు, కూలీలు ఏకమవ్వాలి

## ముకుందాపురంలో ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలు ప్రారంభం




**ఇల్లందు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడమే నిజమైన దేశ భద్రత అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా రైతులు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ పిలుపునిచ్చారు. ఇల్లందు మండల కేంద్రం ముకుందాపురంలో అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సమావేశాల సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం జరిగిన బహిరంగ సభలో విశ్వ జంపాల, కామ్రేడ్ అశోక్ మాట్లాడారు.

### రైతే దేశానికి ఆహార సైనికుడు

విశ్వ జంపాల మాట్లాడుతూ.. సరిహద్దుల్లో సైనికులు దేశాన్ని కాపాడుతుంటే, దేశ ప్రజల ఆకలి తీర్చేందుకు రైతులు కష్టపడుతున్నారని, అందువల్ల రైతులు దేశానికి ఆహార సైనికులని పేర్కొన్నారు. మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఇచ్చిన 'జై జవాన్-జై కిసాన్' నినాదం నేటికీ దేశ మనుగడకు అత్యంత ప్రాధాన్యమైనదన్నారు. ఆకాశహర్మ్యాలు, సాఫ్ట్‌వేర్ రంగం ఎంత అభివృద్ధి చెందినా ప్రజలకు చివరకు అవసరమయ్యేది అన్నమే తప్ప సాఫ్ట్‌వేర్ కాదన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్ వంటి సాగు వ్యయాలు పెరుగుతున్నా రైతులకు అందే ప్రభుత్వ మద్దతు తగ్గడం ఆందోళనకరమన్నారు. రైతు ఆత్మహత్యకు దారితీసే పరిస్థితులు ఏర్పడటం సమాజానికే అవమానమని అన్నారు.

రైతులకు గౌరవం, గిట్టుబాటు ధర, సాగుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

### కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని అప్పగించే ప్రయత్నం

కామ్రేడ్ అశోక్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు వ్యవసాయ రంగానికి ముప్పుగా మారుతున్నాయని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని బహుళజాతి సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను రైతులు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. స్వామినాథ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సాగు ఖర్చుపై 50 శాతం లాభం కలిపి కనీస మద్దతు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కార్మిక నియమావళిలుగా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రైతులు, కార్మికులు, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యమై ప్రజావ్యతిరేక విధానాలపై సుదీర్ఘ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

### కరువు రాష్ట్రంగా ప్రకటించాలి

ఏఐకేఎంఎస్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు. తెలంగాణను తక్షణమే కరువు రాష్ట్రంగా ప్రకటించాలని, పంట నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి, ఉపాధి కోల్పోయిన ప్రతి కూలీ కుటుంబానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు పనులను పునరుద్ధరించి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలతో పాటు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించాలని కోరారు.

### ఆదివాసీలకు హక్కులు కల్పించాలి

అడవులు, అటవీ ఖనిజ సంపద, భూములపై ఆదివాసీలకు పూర్తి హక్కులు కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరింది. ఐదో షెడ్యూల్, పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం-2006ను పకడ్బందీగా అమలు చేయాలని, నాలుగు కార్మిక నియమావళులను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని తీర్మానించింది. భూసంస్కరణలు అమలు చేసి మిగులు, బంజరు, పోడు భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేసింది.

### ఆకట్టుకున్న విప్లవ గేయాలు

సమావేశాలకు ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ సనప పొమ్మయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి బాణోత్ ఊక్లా, రాష్ట్ర నాయకులు మట్టపల్లి అంజయ్య, ఇరుగు నాగయ్య, షేరు మధు, గుగులోత్ రామచంద్రు, పరిగె మంగన్న, వంగూరి వెంకన్న, గౌని భాగ్యలక్ష్మి, కలహస్తి శివ, బుజ్జయ్య, నారాయణ, లింగయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

---

# ముడుపులు చెల్లిస్తే ఏ మూలకున్న భూమికైనా రిజిస్ట్రేషన్ చేస్తాం

**సింగరేణి భూములకు రిజిస్ట్రేషన్లు ఎలా..?**

**దళారులతో ములాకత్.. అడ్డగోలు రిజిస్ట్రేషన్లు**

**రిజిస్ట్రేషన్ విలువను బట్టి ముడుపులు**

**సాధారణ వ్యక్తులు పోతే నిబంధనల అడ్డంకులు**

**దళారుల మధ్యవర్తిత్వంతోలనే రిజిస్ట్రేషన్లు సాధ్యం**

**లింకు డాక్యుమెంట్లు లేకుండానే ఇండ్లు, స్థలాల బదలాయింపులు**

**ఇల్లందు, ప్రభాతవార్త:** ఉడుపుల చెల్లిస్తే ఏ మూల నున్న భూములకైన రిజిస్ట్రేషన్లు చేసే సత్తా సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఉందని తెలుస్తోంది. ఎలాంటి సమస్త భూములైన ఎవరినైనా ఎక్కడున్న మధ్యవర్తుల ద్వారా ముడుపులు చెల్లిస్తే చాలు ఇట్టే స్టేషన్ చేసి పట్టా చేతిలో పెడుతున్నారు ఎందుకు ఉదాహరణ ఇల్లందులోని సింగరేణి భూములను రిజిస్ట్రేషన్ చేయడమే... దీనికి తోడు ఎలాంటి లింకు డాక్యుమెంట్స్ లేకుండా కూడా రిజిస్ట్రేషన్ చేయవచ్చని సబ్ రిజిస్టర్ చెప్పకనే చెప్తున్నారు. రిజిస్టర్ కార్యాలయం మొత్తం మధ్య వార్తలు దళారుల చేతుల్లోని నడుస్తుంది...ఆస్తులు రిజిస్ట్రేషన్ కావాలా.. పలుమార్లు రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినా పనులు కావడం లేదా... నిబంధనల కొర్రీలతో వెనక్కి బెడుతున్నారా.. లింకు డాక్యుమెంట్లు లేవని, ఇతర పత్రాలు లేవని అంటున్నారా.? అవును అంటూ పలువురు రిజిస్ట్రేషన్ కోసం వెళ్లిన వారు పేర్కొంటుండటం గమనార్హం. కానీ గుట్టు చప్పుడు కాకుండా పైన పేర్కొన్న నిబంధనలను తుంగలో తొక్కుతూ సింగరేణి స్థలాలకు సంబంధించిన ఆస్తులను పైసలతో కొందరు దళారులు చక్కబెడుతుండటం గమనార్హం. అవసరమైన డాక్యుమెంట్లు లేకున్నా... సింగరేణి స్థలమైనా.. లింకు డాక్యుమెంట్లు ఊసే కనడకపోయినా నిబంధనలకు పాతరపెట్టి దళారుల ప్రమేయంతో రిజిస్ట్రేషన్లను చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇల్లెందులో సింగరేణి ఆస్తులను సైతం రిజిస్ట్రేషన్లు చేస్తున్న వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిందనే చెప్పొచ్చు. సాధారణ ప్రజలు పోతే సింగరేణి స్థలాలను రిజిస్ట్రేషన్లు చేయడం కష్టంగా ఉండగా కొందరికి ఎలా రిజిస్ట్రేషన్ చేశారనే ప్రశ్నలను కురిపిస్తున్నారు. కేవలం కాసులను కురిపిస్తే చాలు దళారుల మధ్యవర్తిత్వంతో ఎలాంటి ఆస్తులైనా సరే పని చక్కబెడుతున్నారనే ఆరోపణలు గట్టిగానే వినబడుతున్నాయి. సింగరేణి తమ ఆస్తుల విషయంలో గమ్మున ఉంటున్నారా.. లేక తెలియకుండానే దళారుల జోక్యంతో పనులు చక్కబెడుతున్నారా అనే విషయం తెలియాల్సి ఉంది.

**- దళారుల రాజ్యం..**

ఇల్లెందులో ఎటువంటి రిజిస్ట్రేషనైనా సునాయాసంగా జరగాలంటే దళారుల ఆశ్రయం తీసుకోవాల్సిందేనంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఏళ్లతరబడి ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసం ప్రయత్నాలు చేసినా కాని పని దళారులను ఆశ్రయిస్తే ఇట్టే నిమిషాల్లో నిబంధనలు సైతం పక్కన పెట్టి పనులు చక్కబెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇల్లెందులో సింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మాణం చేసుకుని జీవిస్తున్న కొంతమందికి ఎటువంటి డాక్యుమెంట్లు లేకున్నా పనులు చక్కబెడుతున్నారంటూ పట్టణంలో గుసగుసలాడుకుంటున్నారు. దళారులు చేసిన డాక్యుమెంట్లను ఆధారంగా చేసుకుని మున్సిపాలిటీకి చెల్లిస్తున్న ఆస్తి పన్ను రశీదులతో రిజిస్ట్రేషన్ కానిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇక పోతే స్థలం విస్తీర్ణాన్ని బట్టి కాసుల డిమాండ్ ఉందని రిజిస్ట్రేషన్‌కు ముందే దళారులు నిర్దేశించిన కాసులుచెలిస్తేనే పనులు కావంటూ సమాచారం.







**- అధికారులకు కాసులు... దళారుల చేతినిండా వసూళ్లు**

రిజిస్ట్రేషన్ విషయంలో దళారుల మధ్య పోటీ పెరిగిపోయిందంటూ ఇటీవల చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కార్యాలయంలో పనులు చక్కబెట్టుకునేందుకు వచ్చే ప్రజలకు వంతుల వారీగా పనులు చక్కబెట్టుకునే వీసులుబాటును సైతం కల్పించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఈ క్రమంలో పత్రాలు సరైనవి లేని పక్షంలో అట్టి రిజిస్ట్రేషన్‌కు భారీగా ముడుపులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ శాఖకు చెల్లించే చలాన్లు రూ. వేలల్లో ఉంటే పని చక్కబెట్టేందుకు దళారులు రూ. లక్షల్లో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రిజిస్ట్రేషన్ విషయంలో జరుగుతున్న ఈ రూ.లక్షల బదలాయింపులు, అక్రమంగా జరుగుతున్న వ్యవహారంపై జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

---

# వరి పండటం ఇక కష్టమేనా..!?

## వర్షం తగ్గింది.. వరి సాగు విస్తీర్ణం క్షీణించింది

**జిల్లాలో ఈ ఏడాది 20 శాతం లోటు వర్షపాతం నమోదు**

**నీళ్లు లేక నోళ్లు తెరుస్తున్న ఆయకట్టు భూములు**

**"నరసాపురం గోపాల చెరువు"లో చుక్క నీరులేదు**

**ఎండుముఖం పడుతున్న పచ్చని వరి పంట**

**"ఎదుళ్లవాగు ఆనకట్ట"కు గోదావరి జలాలే దిక్కు**

**మూడు నెలల్లోనూ ఆశించిన స్థాయిలో కురవని వర్షాలు**





**జూలూరుపాడు, ప్రభాతవార్త:** ఒకప్పుడు చెరువులు, వాగులు నిండితే పచ్చని వరి పైర్లు కళ్లకు పండుగలా కనిపించేవి. ఇప్పుడు అదే పొలాల్లో నీటి కోసం ఎదురు చూపులు మొదలయ్యాయి. వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం, స్థానిక చెరువులు, ఆనకట్టల్లో నీటి నిల్వలు తగ్గిపోవడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో వరి సాగుపై నీటి కష్టాల ప్రభావం స్పష్టంగా కనిపి స్తోంది. వర్షాభావం కారణంగా ఈ ఏడాది వరి సాగు విస్తీర్ణం కూ డా తగ్గింది. ఇప్పటికే సాగు చేసిన ఆయకట్టు భూముల్లోనూ నీటి కొరత కారణంగా పచ్చని వరి పంటలు ఎండుముఖం పడుతున్నాయి.

### నరసాపురం గోపాల చెరువులో.. నీటి జాడేది?

పడమట నరసాపురం గ్రామంలోని గోపాలకుంట చెరువు పరిధిలో సుమారు 50 ఎకరాల ఆయకట్టు ఉంది. చెరువు నీటి నిల్వ సామర్థం సుమారు 8 ఎంసీఎఫ్టీ. ఈ చెరువు కింద సాగయ్యే భూములకు వర్షాలు, చెరువులోని నీటి నిల్వలే ప్రధాన ఆధారం. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆయకట్టు కింద రైతులు పూర్తిస్థాయిలో వరి పంటను సాగు చేయలేకపోయారు. అయితే ఈసారి చెరువులో ఆశించిన స్థాయిలో నీరు లేకపోవడంతో కొద్ది విస్తీర్ణంలో వరి సాగు చేసిన ఆయకట్టు రైతుల్లో కూడా ఆందోళన నెలకొంది. వరి పంటకు కీలక సమయంలో నీరు అందకపోతే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఎదుళ్లవాగు ఆనకట్ట కింద 477 ఎకరాలు

మాచినేనిపేట వద్ద ఉన్న ఎదుళ్లవాగు ఆనకట్ట పరిధిలో సుమారు 477 ఎకరాల ఆయకట్టు ఉంది. ఆనకట్ట నీటి నిల్వ సామర్థం 11.11 ఎంసీఎఫ్టీ. ఈ ఆయకట్టు కింద వందలాది ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. ఇక్కడ తొలకరి సీజన్లో జూన్, జూలైలో వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు వరి సాగు చేసేందుకు వెనుకంజ వేశారు. దీని కారణంగా ఆనకట్ట కింద కూడా సాగు విస్తీర్ణం తగ్గింది. అయితే స్థానికంగా సరిపడా వర్షాలు లేకపోవడంతో ఆనకట్టలో నీటి లభ్యతపై వరి సాగు చేసిన రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ పరిస్థితుల్లో కాకర్ల ఎర్రవాగు ప్రాజెక్టు నుంచి ఎదుళ్లవాగు ద్వారా ఆనకట్టకు గోదావరి జలాలను మళ్లించి నీటి కొరతను అధిగమించాలని రైతులు కోరుతున్నారు. సాగునీరు అందితే వందల ఎకరాల పంటలను కాపాడు కోవచ్చని ఆశిస్తున్నారు. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు సీతారామ ప్రధాన కాలువ నుంచి గోదావరి జలాలను మళ్లించడం ద్వారా కాకర్ల ఎర్రవాగు ప్రాజెక్టులోకి నీరు చేరింది. అక్కడి నుంచి ఎదుళ్లవాగు ద్వారా ఆనకట్ట వద్దకు గోదావరి జలాలు చేరడంతో ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు నీరు అందింది. వరి పంట చేతికి వచ్చేంతవరకు గోదావరి జలాలను ఇదేవిధంగా కొనసాగించి ఆదుకోవాలని రైతాంగం విజ్ఞప్తి చేస్తోంది.

### జిల్లాలో ఏడాది 20 శాతం లోటు వర్షపాతం నమోదు

జిల్లాలో 2026 ఖరీఫ్ వర్షాకాలం ఆశించిన స్థాయిలో సాగలేదు. జూన్, జూలైలో వర్షపాతం దాదాపు సాధారణంగా నమోదైనా.. ఆగస్టులో తీవ్ర లోటు ఏర్పడింది. సాధారణంగా 307.5 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 149.6 మి.మీ. మాత్రమే కురిసింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జిల్లాలో 675.4 మి.మీ. వర్షపాతం నమోదుకాగా, సాధారణ వర్షపాతం 949.4 మి.మీగా ఉంది. దీంతో సీజన్‌లో సుమారు 20 శాతం లోటు నమోదైంది. సెప్టెంబర్ చివరి వారంలో వర్షా లు కొంత మేరకు పుంజుకున్నా.. అప్పటికే సాగునీటి వనరులపై ప్రభావం పడింది. చెరువులు, వాగులు, ఆయకట్టు పరిస్థితిపై రైతులు ఆందోళన చెందాల్సి వస్తుంది.

### నీళ్ల లేక.. నోళ్ల తెరుస్తున్న భూములు

పొలాల్లో పచ్చదనం కనిపిస్తున్నా.. ఆ పచ్చదనం వెనుక నీటి కోసం రైతుల ఆందోళన దాగి ఉంది. వరి పంటకు కీలకమైన దశలో నీరు అందకపోతే మొక్కల ఎదుగుదల దెబ్బతినడంతో పాటు దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. కొన్ని ప్రాంతాల్లో పొలా లు నీటి కోసం నోళ్లు తెరిచినట్లుగా కనిపిస్తుండగా.. మరికొన్ని చోట్ల పచ్చని వరి పంటలు ఎండుముఖం పడుతున్నాయి.

### తగ్గిన వరి సాగు విస్తీర్ణం.. భవిష్యత్తుపై ప్రశ్నలు

నీటి లభ్యతపై అనిశ్చితి పెరగడంతో ఈ ఏడాది మండలంలో వరి సాగు విస్తీర్ణం తగ్గింది. పెట్టుబడి పెట్టి చివర్లో నీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందనే భయంతో కొంతమంది రైతులు వరికి దూరంగా ఉన్నారు. నీటి వనరులపై ఆధారపడి సాగు చేసిన రైతులకు ప్రస్తుత పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది.

### చెరువులు నిండితేనే.. ఆయకట్టు పచ్చబడుతుంది

చెరువుల్లో నీరు ఉంటేనే ఆయకట్టు పచ్చబడుతుంది. ఆనకట్టల్లో నిల్వ ఉంటేనే రైతు నిశ్చింతగా పంట వేయగలడు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ నీటి వనరులపై దృష్టి పెట్టడంతో పాటు అవసరమైన చోట గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తేనే ఆయకట్టు భూములకు ఊరట లభిస్తుందని రైతులు వాపోతున్నారు.

### నీటి భద్రతపై ఇప్పుడే దృష్టి

వర్షాధార ప్రాంతాల్లో ఒక్క ఏడాది వర్షాభావ పరిస్థితి పంటలపై ఎంతటి ప్రభావం చూపుతుందో జూలూరుపాడు పరిస్థితి స్పష్టం చేస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చెరువుల పూడికతీత, కాలువల మరమ్మతులు, నీటి నిల్వ సామర్థం పెంపు, వర్షపు నీటి సంరక్షణ, అవసరమైన చోట్ల గోదావరి జలాల మళ్లింపు వంటి తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

---

# అభివృద్ధి పేరిట అంధకారం

**కొత్తగూడెం, పాల్వంచ కార్పొరేషన్‌లో ఏముంది గర్వకారణం?**

**కార్పొరేషన్ హోదా వచ్చినా మారని రూపురేఖలు**

**60 డివిజన్లలో పడకేసిన పారిశుధ్యం**

**ధ్వంసమైన రహదారులు**

**అధికారుల నిర్లక్ష్యం**

**పాలకుల అలసత్వంపై మండిపడుతున్న ప్రజలు**

**పాల్వంచ, ప్రభాతవార్త:**




కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో పాల్వంచను విలీనం చేసి, "అభివృద్ధి" అనే ఆకర్షణీయమైన పదంతో కార్పొరేషన్ హోదా కల్పించినప్పుడు స్థానిక ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారు.కార్పొరేషన్‌గా ఏర్పడితే ఊరి రూపు రేఖలు మారిపోతాయని,సకల సౌకర్యాలు అందుబా టులోకి వస్తాయని భావించారు. కానీ ఆచరణలో మాత్రం ఆ ఆశలన్నీ అడియాసలయ్యాయి. విలీనం జరిగి రోజులు గడుస్తున్నా సమస్యలు పాతవే, వ్యర్థాలు పాతవే.మొత్తం 60 డివిజన్లలో కనీసం ఒక్క డివిజన్ అయినా పరిశుభ్రంగా ఉండి మోడల్ డివిజన్‌గా మారిందా అంటే అదీ లేదు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లు చెత్తా చెదారం, మౌలిక వసతుల లేమితో దుర్భరంగానే దర్శనమిస్తున్నాయి.

### ధ్వంసమైన రహదారులు..ప్రమాదకరంగా ట్రాఫిక్:

అభివృద్ధి పనుల పేరుతో ప్రధాన రహదారులను గుంతలమయం చేశారు. పైపులైన్ల మరమ్మతులు,ఇతర పనుల కోసం తవ్విన రోడ్లను మళ్లీ సరిగ్గా పూడ్చకపో వడంతో వాహనదారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. రోడ్లపై మట్టి పేరుకుపోయి, పిచ్చి మొక్కలు పెరిగినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన అధికారులు నామమాత్రంగా తాత్కాలిక సిగ్నల్స్ వేసి చేతులు దులుపుకున్నారు.కాలినడకన రోడ్డు దాటేందుకు అవసరమైన జీబ్రా క్రాసింగ్ గుర్తులను పూర్తిగా మరచిపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

### మూలనపడ్డ చెత్త వాహనాలు.

### టీ పి ఓ ఆచూకీపై పత్రికల కథనాలు:

కార్పొరేషన్ స్థాయిలో పారిశుధ్య నిర్వహణ కోసం లక్షల రూపాయల ప్రజాధనంతో కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాలు వినియోగానికి నోచుకోక మూలనపడి తుప్పు పడుతున్నాయి.మరోవైపు అధికారుల నిరక్ష్యం పరాకాష్టకు చేరింది.పట్టణాభివృద్ధిలో కీలకమైన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ విధులకు అందుబాటులో ఉండటం లేదని పత్రికల్లో "టీపీఓ ఎక్కడ......?" అని వార్తలు వచ్చినా పాలకులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. అధికా రులు కేవలం జీతాల కోసం పనిచేస్తూ,పాలకులతో కలిసి "తూతూ మంత్రం"గా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### కార్పొరేటర్ల దయనీయ స్థితి..నాయకుల ఆధిపత్య పోరాటాలు:

తమ డివిజన్లను సుందరీకరిస్తామని భావించిన నూతన కార్పొరేటర్ల పరిస్థితి "నయా కార్పొరేషన్‌లో కార్పొరేటర్లకు నయా పైసా లేదు" అన్న చందంగా మారింది. నిధుల కొరతతో వారి చేతులు కట్టేయడంతో ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేక ఆవేదన చెందుతున్నారు. మరోవైపు అధికార,మిత్రపక్ష నాయకులు కేవలం ఆధిపత్య పోరాటాలకే పరిమితమయ్యారే తప్ప, ప్రాంత అభివృద్ధిపై పోరాటం చేయడం లేదు.పట్టణంలోని మేధావులు, ప్రముఖులు,వ్యాపారవేత్తలు కూడా సమస్యలపై ఒకటి రెండు సమావేశాలు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### ప్రజల్లో చైతన్యమే ఏకైక మార్గం:

రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రజాసేవకే ప్రాధాన్యమిచ్చినప్పుడే వ్యవస్థలు బాగుపడతాయి. డబ్బులకు ఆశపడకుండా పని చేసే నికార్సైన అభ్యర్థులను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యానికి,ఈ ప్రాంత భవిష్యత్తుకు న్యాయం జరుగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్ల పునర్నిర్మాణం, పారిశుధ్య సమస్యల పరిష్కారంపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

---

# తుమ్మినా కొడుతున్నాడు ఈ వార్డెన్ ఉంటే ఇళ్లకు వెళ్లిపోతాం

**దుమ్ముగూడెంలోని ఎస్టి బాలుర వసతిగృహానికి చెందిన విద్యార్థులు ఆందోళన**

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 4)**





హాస్టల్లో వార్డెన్ ఇష్టారీతిగా కొడుతున్నాడని ఈ వార్డెన్ ఉంటే తాము ఇళ్ళకు వెళ్ళిపోతామంటూ దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఎస్టీ బాలుర వసతి గృహానికి చెందిన విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఎస్టీ బాలుర వసతి గృహానికి కొన్ని రోజుల క్రితం కొత్తగా వార్డెన్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టాడు అకారణంగా మమ్ములను కొడుతున్నాడంటూ హాస్టల్లో ఉండే విద్యార్థులు ఆదివారం ఆందోళన వ్యక్తం చేశారు తాను తుమ్మినందుకు వార్డెన్ కొట్టాడు అంటూ ఇంటర్ చదువుతున్న ఒక విద్యార్థి తెలిపాడు తొమ్మిదో తరగతి చదువుతున్న కుర్సం అశ్వినితేజ అనే విద్యార్థి పై విచక్షణ రహితంగా వార్డెన్ కొట్టాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు హాస్టల్లో ఉన్న విద్యార్థులను అసభ్య పదజాలలతో దూషిస్తూ గతిలేక ఇక్కడికి వచ్చారంటూ వార్డెన్ కొడుతున్నాడని పలువురు విద్యార్థులు ఆరోపిస్తున్నారు వసతి గృహంలో చదువుతున్న గుండి జస్వంత్ ఇర్ప్గా ప్రవీణ్ నూప వరాలు కోడి నాగేంద్ర పోడియం శ్రీహర్ష తేజ అనే విద్యార్థులను శనివారం అకారణంగా కొట్టాడు అంటూ విద్యార్థులు తమ బాధను వ్యక్తపరిచారు ఇదే పరిస్థితి కొనసాగితే ఈ వసతి గృహంలో ఉండలేమంటూ ఇంటికి వెళ్లి పోతామంటూ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉండగా ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలు కావస్తున్న తమకు భోజనం పెట్టలేదంటూ విద్యార్థులు ఆరోపిస్తున్నారు దుమ్ముగూడెం లో ఉన్న ఎస్టీ బాలుర వసతి గృహంలో హై స్కూల్ విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు కూడా ఉన్నారు.

### వార్డెన్ వివరణ..

విద్యార్థులను మంచి మార్గంలో పెట్టేందుకు తాను ప్రయత్నించానని వేరే దురుద్దేశం ఏమీ లేదని ఇకపై ఇటువం టివి జరగకుండా చూసుకుంటానని వార్డెన్ వివరణ ఇచ్చారు.

# కూటమినేతలతో ఎమ్మెల్యే పాయం భేటీ

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 04:**

ఈ నెల 9వ తేదీన జరగనున్న ఆర్టీసీ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో మణుగూరు ఆర్టీసీ డిపోకు చెందిన ఎస్ డబ్ల్యూ ఎఫ్, టిఎంయూ, ఐఎన్ టి యూసి సంఘాల ప్రతినిధులు కూటమిగా ఏర్పడ్డారు. ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించిన కూటమి నాయకులు, ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో కీలక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలు, ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ,



యూనియన్ ఎన్నికల సమన్వయం, ప్రచార కార్యాచరణ తదితర అంశాలపై ఎమ్మెల్యేతో నాయకులు విస్తృతంగా చర్చించారు. మణుగూరు ఆర్టీసీ డిపో పరిధిలో మొత్తం 241 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ భేటీలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ యూనియన్ ప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కార్మికుల సమస్యలను ఐక్యంగా ప్రస్తావించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో ఎన్నికల సమన్వయకర్తలు పీఎస్ రెడ్డి, ఆర్ఎం రెడ్డిలతో పాటు ఐఎన్టీ యూసీ డిపో సెక్రటరీ టీఆర్ఎల్ . చారి, తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ డిపో సెక్రటరీ బి. రాములు నాయక్, సీ ఐ టీ యూ డిపో సెక్రటరీ తాటి సుధాకర్, తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కూటమి ప్రతినిధులు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గ్రామాల్లో పర్యటించిన బీజాపూర్ ఎమ్మెల్యే విక్రమ్ మడివి

**.పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 04.**

మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామాలలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ ఎమ్మెల్యే విక్రమ్ మడివి ఆదివారం పర్యటించారు. మద్దులగూడెం, తిర్లాపురం,సుందరయ్య నగర్ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన వలస ఆదివాసీ గిరిజనులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ గిరిజనులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తాము ఎన్నో ఏళ్లుగా వలస వచ్చి ఇక్కడ నివసిస్తున్నప్పటికీ పోడు భూములకు పట్టాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కుల ధ్రువీకరణ పత్రాలు సైతం లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు,విద్య, ఉపాధి తదితర అంశాల్లో అనేక సమస్యలు



ఎదురవుతున్నాయని తెలిపారు. గిరిజనుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే విక్రమ్ మడివి సమస్యలను సంబంధిత స్థానిక మంత్రులు,తెలంగాణ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వలస ఆదివాసీలకు ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి,సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తానని తెలిపారు.సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న వలస ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు.సింగిరెడ్డిపల్లి సర్పంచ్ పండా ముక్తేష్,ఉప సర్పంచ్ కిషోర్లు ఆదివాసీల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పోడు భూములకు పట్టాలు,కుల ధ్రువీకరణ పత్రాలు తదితర సమస్యలపై ప్రత్యేకంగా వివరించారు. అనంతరం ఆదివాసీ సంఘాల నాయకులు, గిరిజనులు, సింగిరెడ్డిపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్‌లు కలిసి ఎమ్మెల్యే విక్రమ్ మడివిని ఘనంగా సన్మానించారు.మద్దులగూడెం గ్రామంలో గిరిజనులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.వలస ఆదివాసీ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా స్థానికులు తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి చేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేంద్ర ఎన్నికల అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 04:**

కేంద్ర ఎన్నికల అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కురం రవి డిమాండ్ చేశారు. ఆదివారం మణుగూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం అక్రమంగా ఓట్లను తొలగించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన పౌరుల ఓటు హక్కును కాపాడాలని, తొలగించిన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల వ్యవస్థను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, కూచిపూడి బాబు, శివ, బానోతు లక్ష్మణ్, దొడ్డపునేని మధు, రహీం, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా దాచేపల్లి శ్రీనివాస్

**రాజాపేట: అక్టోబర్ 4 ప్రభాతవార్త**

ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా రాజాపేట కు చెందిన దాచేపల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. రాజాపేట భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు యువత, ప్రతి కార్యకర్తని వెన్నంటి ప్రోత్సహిస్తూ పతి ప్రోగ్రాం లో యువకులకు దీటుగా పనిచేస్తూ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్బంగా దాచేపల్లి శ్రీనివాస్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# పిచ్చి కుక్కల స్వైర విహారం

## పలువురినీ గాయపరిచిన కుక్కలు

## భయాందోళన చెందుతున్న గ్రామస్తులు

**కామేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

:కామేపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పిచ్చి కుక్కలు స్వైర విహారం



చేస్తున్నాయి.అడ్డు వచ్చిన వారిని కాటేసి గాయపరుస్తు న్నాయి.ఆదివారం కొత్ర తండాలో బాలుడు తో పాటు పలువురిని గాయపరిచాయి. విచ్చలవిడిగా కుక్కలు స్వైర విహారం చేస్తూ అడ్డు వచ్చిన వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. దీంతో పిల్లలతో పాటు గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.తక్షణమే పిచ్చికుక్కల బెడదను నివారించాలని తద్వారా ప్రజల నిండు ప్రాణాలను కాపాడాలని, భయాందోళనలు తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు.ఈ విషయమై పంచాయతీ పాలకవర్గం, సంబంధిత అధికారులు పిచ్చికుక్కల బెడదను నివారించాలని కోరారు.కాగా కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిచ్చి కుక్కలు కరిచి గాయపరిచే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని గాయపడిన బాధిత కుటుంబీకులు, పలువురు ఈ సందర్భంగా కోరారు.






# సింగరేణి ఎస్సీ సివిల్ కాంట్రాక్టర్ల నూతన కమిటీ



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 04:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్సీ కమ్యూనిటీ సివిల్ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, ఐక్యత కోసం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మణుగూరులో ఆదివారం నిర్వహించిన ఈ ఎన్నికల కార్యక్రమంలో స్థానిక కాంట్రాక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంట్రాక్టర్లకు సమాన అవకాశాలు కల్పించడం, సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం, సంక్షేమం కోసం కృషి చేయడమే కమిటీ ప్రధాన లక్ష్యాలని నాయకులు తెలిపారు.నూతన కమిటీ

గౌరవ అధ్యక్షులుగా రాజ్ వీర్,గౌరవ సలహాదారుగా మునిగెల రమేష్, అధ్యక్షులుగా కటుకూరి శ్రీనివాస్ రావు,ఉపాధ్యక్షులుగా ముసలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శనిగారపు సునీల్,కార్యదర్శిగా గోవింద శ్రీనివాస్ కోశాధికారిగా చింతమల్ల రమేష్ వీరితో పాటు మరో 14 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంట్రాక్టర్లందరికీ నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ కాంట్రాక్టర్లు, సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా



**.పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 04.**

మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కోడిరెక్కల రమేష్ తండ్రి కోడిరెక్కల గురుమూర్తి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇర్ప సంబశివరావు,మాజీ సర్పంచ్ కొమరం నారాయణ,మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ,సీనియర్ నాయకులు దాట్ల వాసు బాబు,పటేల్ భద్రయ్య,రాయల సత్యనారాయణ, బుల్లిబాబు, పోలిశెట్టి సత్తిబాబు,ముక్కు వెంకటేశ్వరరెడ్డి,దొడ్డా శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, దాట్ల మోహన్ రావు, రమేష్,జాడి కిరణ్,వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు లేని స్థలంలో ఇంటి నెంబర్లు ఎలా కేటాయించారు

**యాదగిరిగుట్ట అక్టోబర్ 4 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని యాదగిరిపల్లిలో 3 వ వార్డులో ఎలాంటి నిర్మాణం లేని 4 ఎకరాల స్థలం లో 3 ఇంటి నంబర్లను ఎలా అ కేటాయించారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన యాదగిరిగుట్టలోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయంలో సుమారు 475000 రూపా యలు చేతులు మారినట్టు గుసగుసలు వినపడుతున్నా యని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ జనరల్ బాడీ సమావేశంలో చైర్మన్ వాణి భరత్ గౌడ్ మాట్లాడుతూ మాది ఆదర్శ మున్సిపాలిటీ అని ఈ ఏడు నెలల కాలంలో ఎటువంటి అవినీతి అక్రమాలు జరగలేదని ఆమె అన్నట్టు తెలిపారు. యాదగిరిగుట్టలో ఒకవేళ అవినీతి జరిగితే 10 రోజుల్లో అవినీతి నిరూపించాలి అని చైర్మన్ సవాల్ విసిరారని ఆయన అన్నారు. అట్టి సవాల్ ను తాము స్వీకరించి ప్రతి రోజు ఒక అవినీతి బయటికి తీయడానికి సిద్ధంగా ఉన్నట్టు ఆయన అన్నారు.

## ఎమ్మెల్యేకు సవాల్‌గా మారిన
# బయ్యారం కాంగ్రెస్ పార్టీ వర్గపోరు..?

### వర్గాలు ఏకమవ్వకపోతే.. ఎమ్మెల్సీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గండమే..!

**బయ్యారం, ప్రభాతవార్త, అక్టోబర్ 4:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతుండటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, మండలంలో కాంగ్రెస్ గ్రాఫ్ వేగంగా పడిపోతుండటం నాయకత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

**-రెండుగా విడిపోయిన పార్టీ..! వీధికెక్కిన ఆధిపత్య పోరు..!**

బయ్యారం మండలంలో పార్టీ స్పష్టంగా రెండు వర్గాలుగా విడిపోయింది. అధికారిక కార్యక్రమాలు, పార్టీ కార్యకలాపాలను సైతం రెండు గ్రూపులు విడి విడిగా నిర్వహిస్తుండటంతో కార్యకర్తల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. నేతల మధ్య సాగుతున్న వర్గపోరు కారణంగా ముఖ్య నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులు, సీనియర్ కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా సీనియర్లకు తమకు తగిన గుర్తింపు లభించడం లేదని, స్థానిక నేతల ఆధిపత్య పోరుతో విసిగిపోయామని క్యాడర్ ఆవేదన వ్యక్తం చేస్తోంది. సీనియర్ నాయకులకు పార్టీలో తగిన గౌరవం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి అధికారంలోకి వచ్చిన వారికి నామినేటెడ్ పోస్టులు కల్పించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో వచ్చిన వారికే తగిన ప్రాధాన్యత ఇస్తున్నారని అధిష్టానం దీనిపై దృష్టి పెట్టి కాంగ్రెస్ కేడర్ ను ఒక్కటిగా చేయాలని పలువురు వేడుకుంటున్నారు.

**-గులాబీ జెండా వైపు చూస్తున్న కార్యకర్తలు..!**

కాంగ్రెస్ వర్గపోరును అనుకూలంగా మార్చుకునేందుకు ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ పావులు కదుపుతోంది. కాంగ్రెస్‌లో అసంతృప్తిగా ఉన్న ముఖ్య నాయకులను, కార్యకర్తలను తమ వైపు తిప్పుకునేందుకు గులాబీ శ్రేణులు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. దీంతో కాంగ్రెస్ క్యాడర్ క్రమంగా బిఆర్ఎస్ వైపు చూపు చూస్తుండటం స్థానికంగా కలకలం రేపుతోంది.

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య రంగంలోకి దిగకపోతే గండమే.!**

ఈ క్రమంలో స్థానిక ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తక్షణమే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బయ్యారం మండల కాంగ్రెస్‌లోని రెండు వర్గాలను ఒకే తాటిపైకి తెచ్చి, విభేదాలను పరిష్కరించకపోతే రాబోయే ఎమ్మెల్సీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. మండలంలో పార్టీలో సమన్వయం లోపిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం అత్యంత కష్టతరంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు జిల్లా ముఖ్య నేతలు బయ్యారంలో దిష్టిబొమ్మగా మారిన వర్గపోరుకు ముగింపు పలికి, క్యాడర్‌లో ధైర్యాన్ని నింపకపోతే బయ్యారంలో కాంగ్రెస్ కోలుకోలేని దెబ్బ తినడం ఖాయంగా కనిపిస్తోంది.

## లివర్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

**క్లినికల్ డైరెక్టర్, కాలేయ సంబంధిత డాక్టర్ నవీన్ పోలవరపు**
**ఫ్యాటీ లివర్, హెపటైటిస్‌తో క్యాన్సర్ ప్రమాదం ..**
**పాంక్రియాస్ స్పెషలిస్ట్ డాక్టర్ కృష్ణ భరద్వాజ్**




**అక్టోబర్ 04, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :**
ప్రపంచవ్యాప్తంగా శర వేగంతో పెరుగుతున్న క్యాన్సర్లలో లివర్ క్యాన్సర్ ఒకటిగా మారుతోందని యశోద హాస్పిటల్ హైటెక్ సిటీకి చెందిన క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, లివర్ వ్యాధుల నిపుణుడు డాక్టర్ నవీన్ పోలవరపు, పాంక్రియాస్ స్పెషలిస్ట్ డాక్టర్ కృష్ణ భరద్వాజ్ తెలిపారు. హనుమకొండలో ప్రత్యేక విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం క్లినికల్ డైరెక్టర్, డాక్టర్ నవీన్ పోలవరపు మాట్లాడుతూ

ఖినిశ్శబ్ద హంతకులుఖిగా ఫ్యాటీ లివర్, హెపటైటిస్ బి, సి వైరస్ లు వస్తున్నాయని అన్నారు. అధిక మద్యపానం వల్ల లివర్ తీవ్రంగా దెబ్బతింటోందని, ముదిరి పోయే వరకు వ్యాధి లక్షణాలు బయట పడక చాలామందికి తెలియదని వారు హెచ్చరించారు. కాళ్లు వాపులు, పొట్ట ఉబ్బరం, లివర్ క్యాన్సర్ వంటి లక్షణాలు ఆలస్యంగా వెలుగులోకి వస్తాయని వైద్యులు వెల్లడించారు. క్రమం తప్పకుండా రక్తపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవడం ద్వారా ముందస్తుగానే వ్యాధిని గుర్తించి వ్యాక్సినేషన్, సరైన చికిత్సలతో ప్రాణాపాయాన్ని తగ్గించవచ్చని సూచించారు. కొలెస్ట్రాల్, మధుమేహం, థైరాయిడ్ సమస్యలను అదుపులో ఉంచుకోవాలని, మద్యపానం మానడం లేదా తగ్గించడం ద్వారా లివర్, ప్యాంక్రియాస్ దెబ్బతినకుండా కాపాడుకోవచ్చని వారు తెలిపారు. పాంక్రియాస్ స్పెషలిస్ట్ డాక్టర్ కృష్ణ భరద్వాజ్ పెగట్రాజ్ మాట్లాడుతూ, అనారోగ్యకరమైన ఆహార అలవాట్ల వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు పెరుగుతున్నాయని, మలవిసర్జనలో మార్పులు, రక్తస్రావం, పొట్ట ఉబ్బరం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

కొలనోస్కోపీ పరీక్ష ద్వారా పేగుల్లో ఏర్పడే పాలిప్స్‌ను తొలిదశలోనే గుర్తించి తొలగించడం వల్ల పెద్దపేగు క్యాన్సర్‌ను నివారించవచ్చని వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూ హెచ్ ఓ ) 2030 నాటికి హెపటైటిస్ నిర్మూలన లక్ష్యంగా చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ సిబ్బంది విజయ్ కుమార్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ దుర్వాసనతో గ్రామస్తుల ఆందోళన

**సూరారం శివారులో రిలయన్స్ గ్యాస్‌పై ఫిర్యాదులు**
**ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు తీర్మానం**




**ఎల్కతుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని సూరారం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన రిలయన్స్ గ్యాస్ సంస్థ నుంచి వెలువడుతున్న దుర్వాసనతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ దుర్వాసన కారణంగా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని, ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు సూరారం గ్రామస్తులు పేర్కొంటున్నారు.

రాత్రి, పగలు అనే తేడా లేకుండా గ్యాస్ దుర్వాసన పరిసర ప్రాంతాలకు వ్యాపిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఆదివారం యువకులు, విద్యార్థులు, గ్రామస్తులు, రి లయన్స్ గ్యాస్ కంపెనీపై చర్యలు తీసుకోవాలంటు సూరారం గ్రామ పంచాయతీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. దుర్వాసన కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, తలనొప్పి, వాంతులు వంటి సమస్యలు ఎదురవుతున్నాయని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోగ్య సమస్యలకు గ్యాస్ దుర్వాసనే కారణమా అనే విషయంపై సంబంధిత అధికారులు శాస్త్రీయంగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

గ్యాస్ సంస్థ కార్యకలాపాలపై అధికారులు తనిఖీలు నిర్వహించి, గాలి నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణాలను పరిశీలించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే కంపెనీపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సూరారం గ్రామ శివారులో పరిస్థితిని పరిశీలించి, ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ముప్పు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## భూ రీసర్వేపై నేడు గ్రామసభ

**ఇల్లందు, అక్టోబర్ 4 ప్రభాతవార్త:**
ఇల్లందు మండలం మామిడిగుండాల గ్రామంలో భూ రీసర్వే కార్యక్రమంపై సోమవారం గ్రామసభ నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఈ గ్రామసభ జరుగుతుందని తహసీల్దార్ ఖాసీమ్ తెలిపారు. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. భూ రీసర్వేకు సంబంధించిన వివరాలు, సమస్యలను గ్రామసభలో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## ఇల్లందు పుర భివృద్ధికి రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయాలి

**జీవో 76 అమలు చేయాలి..**
**మంత్రి పొంగులేటికి మున్సిపల్ చైర్‌పర్సన్ కిరణ్ మిత్ర వినతి**



**ఇల్లందు, అక్టోబర్04, ప్రభాతవార్త:**
మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.30 కోట్ల నిధులు తక్షణమే మంజూరు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ కోరారు. ఈ మేరకు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులతో కలిసి ఖమ్మంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇల్లందు మున్సిపాలిటీకి గతంలో ఇచ్చిన హామీ మేరకు రూ.30 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధులు విడుదల చేయాలని కోరారు. పట్టణంలో రహదారులు, డ్రైనేజీలు, పారిశుద్ధం, మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు అత్యవసరంగా అవసరమని వివరించారు. అలాగే జీవో నెం.76ను పూర్తిస్థాయిలో అమలు చేసి మున్సిపాలిటీకి రావాల్సిన ప్రయోజనాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మున్సిపాలిటీ వద్ద తగినన్ని నిధులు లేవని, జిల్లా కలెక్టర్ నిధుల నుంచి రూ.30 లక్షలను తక్షణమే విడుదల చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇల్లందు పట్టణ అభివృద్ధి, దసరా ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని చైర్‌పర్సన్ కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండి జాఫర్, సుదర్శన్ కోరి, సిహెచ్ శృతి రమేష్, ఎస్కె సైదుమియా, కొర్లపాటి కిరణ్, పర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు

**రాజాపేట అక్టోబర్ 4 ప్రభాతవార్త**




మండల కేంద్రమైన రాజాపేట లో త్వరలోనే ముదిరాజ్ ప్రజా వీరుడు పండగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు రాజపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు విగ్రహ దాత పులి చంద్రమోళి తెలిపారు. ఆదివారం ఆయన వివరాలు తెలుపుతూ పోలీస్ స్టేషన్ సమీపంలో విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు మండలంలోని ముదిరాజు కులస్తుల సహకారం ప్రోత్సాహం ఇతర ప్రాంతాలలోని ముదిరాజుల దాతృత్వం తో విగ్రహ ఏర్పాటు ఘనంగా చేపట్టనున్నట్లు వివరించారు. విగ్రహం నమూనా సెల్ఫీకి అందజేసి ఏర్పాటు చేస్తున్నట్లు త్వరలోనే రాజపేటకు పండుగ సాయన్న విగ్రహం రానున్నట్లు చెప్పారు. విగ్రహ ఏర్పాటుకు దాతలు సహకరించాలని, కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

## సేవ్ డెమక్రసీ వారోత్సవాలను విజయవంతం చేయాలి

**దమ్మపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త:**



ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న 'సేవ్ డెమోక్రస్తీ వారోత్స వాలను దమ్మపేట మండలంలో విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు కక్కిరాల రమేష్ పిలుపునిచ్చారు. పీసీసీ, డీసీసీ నాయకత్వం, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మార్గ దర్శకత్వంలో నిర్వహించనున్న ఈ వారోత్స వాల్లో మండల స్థాయి నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ లెవల్ ఏజెంట్లు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి 'సేవ్ డెమోక్రస్తీ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, 8వ తేదీన అఖిల పక్ష ప్రజా స్వామ్య పరిరక్షణ మార్చ్‌లో భారీ సంఖ్యలో శ్రేణులు పాల్గొనాలని విజయవంతం చేయాలన్నారు.

## నాచారం జగదాంబ ఆలయ రహదారిని సుందరీకరించాలి



**దమ్మపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త:**

దమ్మపేట మండల పరిధిలోని నాచారం గట్టుపై కొలువుతీరిన ప్రసిద్ధ జగదాంబ దేవాలయానికి వెళ్లే రహదారి అత్యంత సుందరంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. నాచారం గ్రామ పెద్దలు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు గండుగులపల్లిలో మంత్రి తుమ్మలను ఆదివారం కలవగా, ఈ సందర్భంగా ఆలయ రహదారి అభివృద్ధిపై ఆయన కీలక సూచనలు చేశారు. ఆధ్యాత్మిక క్షేత్రమైన నాచారం జగదాంబ గుడికి వచ్చే భక్తులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించేలా రహదారిని మోడల్‌గా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. రహదారి మధ్యలో సుందరమైన డివైడర్లు ఏర్పాటు చేయడంతో పాటు, పచ్చదనం ఉట్టిపడేలా వివిధ రకాల మొక్కలను నాటాలని సూచించారు. ఆలయ రహదారిని మోడల్‌గా మార్చేందుకు ఇంజనీరింగ్ అధికారులు, నాచారం గ్రామస్తులు సమన్వయంతో నాణ్యతా ప్రమాణాలకు లోబడి పనులు చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 6న ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ ప్రజా ప్రతినిధుల జాతీయ సదస్సు

**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 4 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఈనెల 6న చలో ఉస్మానియా ప్రజా ప్రతినిధుల పోస్టర్ ఆవిష్కరణ అనంతరం, ఆత్మకూర్ ఎం మండలంలో విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రతి గ్రామం నుండి మండలం నియోజకవర్గ జిల్లా కేంద్రంలోని భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎఫ్ అనేక పోరాటాలు చేపట్టి జాతికి శక్తిగా నిలిచిందని పేర్కొన్నారు .దేశంలో సుదీర్ఘకాలంగా సామాజిక విద్యార్థి సంఘంగా నిలిచిన చరిత్ర ఒక్క ఎమ్మెస్ ఎఫ్ కు మాత్రమే దక్కుతుందని అన్నారు .ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం ద్వారా గత విద్యా సంవత్సరం ఈ విద్యా సంవత్సరం మాదిగ విద్యార్థులకు గణనీయమైన అవకాశాలు దక్కాయని ఆయన అన్నారు .ఎస్సీ వర్గీకరణ పలాలు పొందిన మాదిగలు ,విద్యార్థులంతా, జాతి భవిష్యత్తు కోసం, ఎమ్మెస్ ఎఫ్, పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కాకపోవడం వల్ల మాదిగల తో పాటు అన్ని వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు పొందిన మందకృష్ణ మాదిగ, పాల్గొంటారని తెలిపారు.

## ఆదివాసి ఉడుంపట్టు ప్రత్యేక సమావేశం



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆదివాసి ఉడుం పట్టు అత్యవసర సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘ రాష్ట్ర అద్యక్షుడు ఉకే ముత్తయ్య దొర పాల్గొని, మాట్లాడుతూ అశ్వారావుపేట, దమ్మపేట మండలంలోని గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు గుడి బడి అనీ తేడ లేకుండా ఎక్కడబడితే అక్కడ ఆదివాసి గిరిజన గ్రామాల్లో గ్రామానికి ఐదు నుంచి పది వరకు బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయన్నారు. గ్రామాల్లో ఈ షాపులు ఏర్పాటు చేసుకోవాలంటే గ్రామాలలోని దేవుడి గుడికి కట్టాలని వేలం పాట రూపంలో గ్రామంలోని బెల్ట్ షాపులు పెట్టే వారినీ సిండికేట్ చేసుకొని రూ. 5లక్షల నుండి రూ. 6 లక్షల వరకు వసూలు చేసుకుంటే గ్రామాల్లో ఎన్ని బెల్ట్ షాపులైనా పెట్టుకోవచ్చు అని రాజకీయ నాయకులు ఎక్సైజ్ అధికారులు తీరు ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ మద్యం బెల్ట్ షాపుల వల్ల లూజు విక్రయాలు జరిగి గ్రామాల్లో ఆదివాసి గిరిజనులు ప్రాణాలు కోల్పోతున్నారని,అనారోగ్యాల పాలవుతున్నారని వాపోయారు. గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపుల వలన గ్రామాల్లో మద్యం సేవించడం వల్ల వచ్చే గొడవలు వలన గ్రామాల్లో నేర ప్రవృత్తి పెరిగిపోతోంది దీన్ని కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అధికారులు ఈ వ్యవహారానంతటి ని గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే ఆదివాసి ఉడుం పట్టు తరఫున ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు కంటే కేశవ గౌడ్, జుజ్జూరి చెన్నారావు, నూప రమేష్, నాగేశ్వరరావు, సున్నం వెంకటేశు, మడకం దుర్గారావు, చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల మీద జరుగుతున్న దాడులపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి




**యాదగిరిగుట్ట అక్టోబర్ 04, (ప్రభాత వార్త ):**

రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల పై జరుగుతున్న దాడులపై ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాల ని శబరిమల అయ్యప్ప సేవా సమాజం నిర్వాహకులు వాసవి సత్రంలో శబరిమల అయ్యప్ప సేవా సమాజం నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా గత రెండు రోజులపాటు యాదగిరిగుట్టలో జరిగిన18వ జాతీయ కార్యవర్గ సమావేశాలు ఘనంగా ముగిసాయి.ఈ సందర్భంగా ఈ సమావే శాలకు దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల నుంచి పలువురు ప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్వాహకులు మాట్లాడుతూ.. సనాతన ధర్మ పరిరక్షణ, దేశంలో చోటుచేసుకుంటున్న మతమార్పిడులు, జిహాదీ శక్తుల ఆగడాలు, దేవాలయాలపై జరుగుతున్న దాడుల వంటి పలు కీలక అంశాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. హిందూ ధర్మ రక్షణ, ఆలయాల భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిజోరం మాజీ గవర్నర్ కుమారన్ రాజశేఖరన్, జాతీయ అధ్యక్షుడు మురుగన్ సెల్వం, జాతీయ కార్యదర్శి నాయని బుచ్చిరెడ్డి, ట్రస్టీ అయితారాములు, రాష్ట్ర అధ్యక్షుడు మంచుకంటి ధనుంజయ్, కార్యదర్శి తలారి వినోద్ కుమార కోశాధికారి లలిత్ కుమార్, అలాగే శేతుమాధవన్, రాజేంద్రన్ పెండెంశ్రీనివాస్ ,వీరేష్.శివశంకర్,సాయిశరన్ జిన్నాంవేణు, గోపాలరెడ్డి, అంజయ్య, కిరణ్,విశ్వం 18 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు..




## వాణిజ్య గ్యాస్ ధర తగ్గించాలి

### సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్




**దమ్మపేట రూరల్ అక్టోబర్ 4 ప్రభాతవార్త :**

వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం రూ.69 పెంచడం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై అదనపు భారమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నిత్యావసర వస్తువులు,కూరగాయల ధరల పెరుగుదలతో సామాన్యుల కుటుంబ బడ్జెట్ తలకిందులవుతోందన్నారు. వాణిజ్య గ్యాస్ ధరల పెంపుతో చాయ్, టిఫిన్, భోజనం ధరలు మరింత పెరిగి ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, కౌలూరి రామకృష్ణ, పతాంజలి, వెంకటేశ్వరరావు, రవి, శ్రీరామ్ మూర్తి, దుర్గయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి రోడ్లకు మహర్దశ

### మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి ప్రత్యేక చొరవ



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మట్టి, గ్రావెల్ రోడ్ల స్థానంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇస్తూ, అసంపూర్తిగా పనులను త్వరితగతిన పూర్తి చేయించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు ఏఎస్ఆర్ నగర్‌లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపుగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అయితే కాలనీ ప్రవేశ ద్వారం వద్ద సుమారు 20 మీటర్ల మేర రోడ్డు పనులు మిగిలి ఉండటాన్ని గుర్తించిన వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. 20వ వార్డు డ్రైవర్స్ కాలనీలో కనకదుర్గమ్మ తల్లి ఆలయం పక్కన సీసీ రోడ్డు నిర్మాణ పనులు నవరాత్రులు ప్రారంభమయ్యే మొదటి రోజు నాటికే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి ప్రమోద్, కౌన్సిలర్ మిండా హరిబాబు, నూర్జహాన్ పాల్గొన్నారు.

## ఆలేరు అభివృద్ధిలో దూసుకెళ్తున్న బీర్ల ఐలయ్య

**రాజాపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి విషయ ంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దూసుకెళ్తున్నారని వచ్చే ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీ ఖాయమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేష్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి రోజు నుండి ఆలేరు అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ప్రజలమధ్యనే నియోజకవర్గంలో తిరుగుతున్నారన్నారు.

# ప్రభుత్వ తీరుతో ఆగ్రహంగా ఉద్యోగ ఉపాధ్యాయులు

**పీఆర్సీ పై కాలయాపన తగదు :పారుపల్లి**

**కారేపల్లి అక్టోబర్4 ప్రభాతవార్త**

ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుతో వారు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సింగరేణి మండల 13వ మహాసభ జరిగింది ఈ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రెండవ పిఆర్సీ అమలుపై విపరీతమైన కాలయాపన చేస్తుందని, వెంటనే పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ,ఉపాధ్యాయ పెన్షనర్లు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అసంతృప్తి తొలగాలంటే పిఆర్సీ ని వెంటనే ప్రకటించడం మినహా ప్రభుత్వము దగ్గర వేరే దారి లేదన్నారు. 40 నెలల కాలంగా ఆలస్యమైన పిఆర్సీ గతంలో ఏ ప్రభుత్వ హయాంలో జరగలేదని విమర్శించారు. ఉద్యోగుల, ఉపాధ్యాయు సమస్యల పరిష్కారంలో మీనమేషాలు లెక్కిస్తుందని, ఉద్యోగులు సమాజంలో భాగం అని గ్రహించాలని హితవు పలికారు. సమస్యల పరిష్కారంలో ఇదే విధమైన కాలయాపన చేస్తే






వచ్చే ఎన్నికల్లో ఇబ్బంది ఎదుర్కొంటుందని తెలియజేశారు. ప్రభుత్వం తక్షణమే పిఆర్సీ ని ప్రకటించడంతోపాటు, సిపిఎస్ రద్దు చేయడం, పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిర్ణీత కాలపట్టిక రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో జిల్లా నాయకులు బానోత్ రాందాస్, రాంబాబు, ఉద్దండ్, సురేష్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెవి.కృష్ణారావు, మంగీలాల్, నాగలక్ష్మి, నాగేశ్వరరావు, ఫణికుమార్, రాములు, సంతూలాల్, రాంబాబు, రమేష్, కృష్ణ, పవన్ కల్యాణ్, దీప, గి. బహదూర్ లాల్ సునీత, కమల, సామ్రాజ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, లక్ష్మి, ఉషారాణి, సోమయ్యచారి, రామకృష్ణ, తులసీదాస్, మురళి, బి. హేమ తదితరులు పాల్గొన్నారు. మహాసభకు ముందుగా ఉద్యమ పతాకాలను ఆవిష్కరించి, పూర్వ అధ్యక్షులు నాగటి నారాయణకు ఘన నివాళులర్పించారు. యుటిఎఫ్ మండల నూతన కమిటీ సింగరేణి మండల యుటీఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కేవీ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి గా బానోత్ మంగీలాల్ , ఉపాధ్యక్షులు గా ఆర్.నాగలక్ష్మి , ఎస్.పవన్ కళ్యాణ్, కోశాధికారి గా ఏటుకూరి నాగేశ్వరరావు, మండల ఆడిటర్ గా దార రాంబాబు, ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ గా మద్దినేని నాగేశ్వరరావు, కార్యదర్శులుగా పీ.రామారావు, జీ. సంతులాల్, ఎన్.శివకోటి, కే. నరేంద్ర, ఎ.సుజాత, జీ.కిరణ్, బీ.బాలకృష్ణ, ఎస్.స్రవంతి, జీ.వెంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారు.

# మామూనూర్ విమానాశ్రయానికి దొడ్డి కొమరయ్య పేరు పెట్టాలి..

**తొలి అమరుడు**

**త్యాగాలు మరువలేనివి.**

**కొణిజర్ల అక్టోబర్ 04 ప్రభాత వార్త:**

వరంగల్ మామూనూర్ విమానాశ్రయానికి తెలంగాణ సాయుధపోరాటలో తోలి అమరుడు దొడ్డి కొమరయ్య పేరు పెట్టాలని ఖమ్మం జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం మల్లేశం,పగడాల మధు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మండలంలోని తనికెళ్ళ గ్రామంలో మండల కురుమ సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని బండారు రాంబాబు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యాఅతిదులుగా జిల్లా కురుమ సంఘం నాయకులు పాల్గొని మాట్లాడారు.కురుమలు సామాజిక రాజకీయ రంగాలలో చాల వెనుకబడి ఉన్నామని ప్రభుత్వం గుర్తించక పోవడం చాల బాధాకరమన్నారు.కురుమలు హక్కుల సాధనకై కురుమల అస్తిత్వం కోసం గలమెత్తి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.తెలంగాణను పాలిస్తున్న ముఖ్యమంత్రులు కురుమ కుల బిడ్డలు నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం,కళ్ళ కపటం వేరుగని వారిగా గుర్తించిన పాలకులు కురుమలకు రాజకీయ అవకాశాలు కల్పించటంలో వివక్షన చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొమరయ్య త్యాగాలు మరువలేనివి ఎన్నికల ముందు కురుమలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలనీ అన్నారు.తెలంగాణ రాష్ట్ర కురుమ జాతిని తలెత్తేవిధంగా ఉంచుతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మామునూరు విమానాశ్రయానికి దొడ్డి కొమరయ్య పేరుపెట్టి కురుమ జాతి గౌరవాన్ని కాపాడాలని వారు కోరారు.ఈ సమావేశంలో గౌరవ సలహాదారులు నర్రి మారయ్య,కృష్ణ,తిప్పతి శ్రీను,గూదె ఎ ా ఎ ౕ య ౕ ్ య , ఎ ే ్ క ౕ ల ఆదినారాయణ,వెంకటేశ్వర్లు,కవిడ మురళీకృష్ణ,తుప్పతి నరసింహారావు,కవిడ రాము,మల్లిఖార్జున్,రొంటే సత్యనారాయణ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముక్తి సాంబశివరావు సేవలు మరువలేనివి

**కామేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కామేపల్లి కి చెందిన యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ నాయకులు, ఆదివాసి ఉద్యమ నేత, జర్నలిస్ట్ ముక్తి సాంబశివరావు మృతి తీరని లోటు అని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్వహించిన సాంబశివరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల లు వేసి నివాళులర్పించి సేవలను కొనియాడారు. సాంబశివరావు సతీమణి జ్యోతి, తండ్రి ముత్తయ్య, అతని చెల్లెకు మనో ధైర్యం కల్పించారు.అండగా ఉంటామని పేర్కొన్నారు. అదే విధంగా సాంబశివరా వు చిత్రపటానికి కామేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలుముల



రమేష్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం, గౌరవ సలహాదారులు కోటగిరి రాము, రాయల బిక్షమయ్య, చినుముల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఇనపనూరి చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.సాంబ మృతి తీరనిలోటని వారి సేవలు చిరస్మరణీయమ న్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్, ఉపసర్పంచ్ అజ్మీర నాగమణి, రవి,ఆర్కే పురం సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు భూక్య సీతారాములు, సూదనపు కోటయ్య, అజ్మీర భాస్కర్, అజ్మీర శివ, భూక్య నరేష్,ఆలోత్ శివ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరికొల్లు సైదులు, లావుడియా వినోద్,గుండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముచ్చర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయం

**కామేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**

ముచ్చర్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల టౌన్ ఫీడర్,సాతానిగూడెం ఫీడర్, బి ఎన్ బంజర ఫీడర్,మద్దులపల్లి ఫీడర్ లకు,సబ్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ మోటార్లకు, ఇండ్లకు సోమవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు తెలిపారు. మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు, రైతులు, ప్రజలు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.




# శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఆలయ కమిటీ



**వైరా టౌన్ అక్టోబర్ 04 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ రెండో వార్డు హనుమాన్ బజార్ లో శ్రీ మహాలక్ష్మిఅమ్మవారి దేవాలయం నందు శ్రీదేవి శరన్న నవరాత్రి మహోత్సవ పోస్టర్ ను జై విలాసిని ఫౌండేషన్ అధినేత కుంచపు రాంబాబు, ఆలయ కమిటీ చైర్మన్ వేముల నాగరాజు కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుందని ఉత్సవాలతోపాటు బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పల్లపు కొండలరావు, ఓర్సు శ్రీను, వేముల కుమార్, బండారు నాగరాజు, ఉప్పు మల్లయ్య , దేవల,శ్రీరామ్ ఓర్సు రామకృష్ణ, తురక చిన్న రాములు, వేముల బాలయ్య, వల్లెపు ఏడుకొండలు,వల్లెపు రాము, పల్లపు సతీష్, ఓర్సు గోపి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం వితర ణ



**కారేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

మాదారం గ్రామానికి చెందిన మూడ్ లక్ష్మా ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి మాదారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ, మండల కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి అవసరమైన సమయంలో సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ సాయం చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాదారం గ్రామ శాఖ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ అజ్మీర రవి, 8వ వార్డు సభ్యుడు పాయం మునేందర్, బర్మావత్ కోటి, బర్మావత్ వీరన్న, బర్మావత్

# నల్లమోతును పరామర్శించిన నాయకులు

**కామేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



తాళ్ల గూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య ను సర్పంచ్ లకావత్ సునీత మంగీలాల్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, నాయకులు పుచ్చకాయల కోటయ్య, వంకాయలపాటి ప్రసాద్, బిఆర్ఎస్ యువజన నాయకులు పుచ్చకాయల ఉదయ్ కిరణ్ ఆదివారం పరామర్శించారు.లక్ష్మయ్య కంటికి శస్త్ర చికిత్స జరగ డంతో వారు పరామర్శించా రు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు.ఆరోగ్యవంతంగా త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

# భూములకు పట్టాలిచ్చారు

## సాగునీటి సౌకర్యం లేక అల్లాడుతున్న గిరిజనులు

### మంత్రి తుమ్మలకు మొర పెట్టుకున్న యాతాలకుంట గిరిజనులు


నీళ్ల లేక బీడుబడ్డ భూమి

సత్తుపల్లి అక్టోబర్ 4 ప్రభాతవార్త

గత రెండు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామస్తులకు, గిరిజనులకు 519 ఎకరాలు భూపట్టాలి ఇవ్వటం జరిగింది. ఇందులో 319 ఎకరాలు గిరిజనులకు ఒక్కొక్కరికి రెండు ఎకరాలు ,ఎకరం చొప్పున దాదాపు 200 మంది గిరిజనులకు భూపట్టాలి ఇవ్వడం జరిగింది. మిగతా 200 ఎకరాలు భూమి ఇతర పేద కులస్తులకు ఇచ్చారు. గత నాలుగేళ్ల క్రితం గిరి వికాస్ పథకం ద్వారా డిఆర్డిఏ పై భూముల్లో గిరిజనులకు 17 బోర్లు మంజూరు చేసి కేవలం 4 బోర్లు మాత్రం వేసిబడ్జెట్ లేదని నిలిపివేశారు. అప్పటి నుంచి గిరిజనులు పై భూముల్లో మంజూరైన మిగతా 13 బోర్లు వెయ్యమని కార్యాలయాలు చుట్టూ తిరిగి వేవారి పోయామని గిరిజనులు వాపోతున్నారు. పై భూముల్లో సైతం బోర్లు వేయడానికి నాడుటిఆర్డిఏ వారు వచ్చినప్పుడు అటవీ శాఖ అధికారులు సైతం అడ్డు తగిలి తమ భూముల్లో వేయటానికి ఎవరిని ఆనాడు మమ్ముల్ని అటవీ శాఖ అధికారులు సైతం ఇబ్బందులు గురి చేశారని గిరిజనులు వాపోయారు. పై భూముల్లో నీటి సౌకర్యం లేక పోవటం వల్ల ఎకరానికి ఏడాదికి పదివేల రూపాయలు కూడా ఆదాయం రావడంలేదని అదే నీటి సౌకర్యం ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సూచనలతో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పామాయిల్ వంటపై రైతులను ప్రోత్సహిస్తున్నందున తాము కూడా పై భూములలో పామాయిల్ పంటలు సాగు చేసుకొని ఆదాయం పొంద తామని గిరిజనులు ముందుకు వస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు పై భూముల్లో మంజూరై నిలిపివేసిన 13 బోర్లు వెంటనే ఏపించి బీడుబడ్డ పై భూములనసస్యశ్యామలం అయ్యే విధంగా చేస్తారని గిరిజనులు మంత్రి తుమ్మలకు వినతిపత్రం ఇచ్చారు.



# కామంచికల్ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన మంత్రి పొంగులేటి

## తీర్థాలలో మూడు కుటుంబాలకు పరామర్శ

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్:



ఇటీవల వ్యవసాయ కూలి పనులకు వెళ్లి వస్తుండగా.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కామంచికల్ గ్రామానికి చెందిన దొంతు సరువు భారతమ్మ నివాసానికి వెళ్లి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే...ఆ ప్రమాదంలో గాయపడిన మరో 11 మంది కూలీలకు రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులోనూ ఈ కుటుంబాలకు తన వంతు సహకారం అందిస్తూ.. ఉండగా నిలుస్తానని అభయం ఇచ్చారు.తీర్థాల గ్రామంలో: ఇటీవలి కాలంలో వివిధ కారణాలతో చనిపోయిన బానోత్ శాంత, ఎస్ కే. అశ్వాన్, శీతల నాగరాజు ఇళ్లకు వెళ్లి.. వారి చిత్రపటాల వద్ద మంత్రి పొంగులేటి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు ప్రతాపనేని రఘు, బోడా వెంకన్న, కిరణ్ కుమార్‌నాయక్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# గిరిజన దర్బార్, ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

భద్రాచలం, అక్టోబర్ 4(ప్రభాతవార్త):



భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో సోమ వారం (అక్టోబర్5) నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్, డివిజన్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తెలిపారు.ప్రజలు, గిరిజనులు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా అందజేయాలని సూచించారు. సంబంధిత అధికారులు ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లోని సమావేశ మందిరాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రజల నుంచి స్వీకరించే ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.

# గేలానికి మొసలి పిల్ల

## తూరుబాక వద్ద గోదావరిలో సంచరిస్తున్న మొసలి పిల్లలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త (అక్టోబర్ 4)



దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామ సమీపంలో గోదావరిలో చేపల వేట కోసం గేలం వేసిన ఒక వ్యక్తి పెద్ద చేప పడిందంటూ ఆనందంతో గేలం బయటకు తీయగా ఆ గేలానికి ఒక మొసలి పిల్ల రావడం చూసి అతను ఖంగుతిన్నాడు టూరు బాక గ్రామ శివారులో ఉన్న గోదావరి నదిలో శనివారం రాత్రి చేపల వేటగాడు గేలాన్ని వదిలి ఇంటికి వెళ్ళాడు తిరిగి ఆదివారం ఉదయం వేసిన గేలాన్ని బయటకి తీద్దామని ప్రయత్నించగా బరువుగా రావడంతో పెద్ద చేప పడిందంటూ ఆనందంగా గేలం తాడును లాగాడు ఆ గేలానికి మొసలి పిల్ల రావడంతో భయభ్రాంతులకు గురయ్యాడు అక్కడే గేలాన్ని వదిలి వెనుతిరిగాడు ఇదిలా ఉండగా గోదావరిలో ఇంకా మొసలి పిల్లలు సంచరిస్తున్నాయని పెద్ద మొసలి కూడా ఉండే అవకాశాలు ఉన్నాయంటూ చేపల వేటకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని తన తోటి స్నేహితులకు చేపల వేటకు వెళ్లే వారికి అతను విజ్ఞప్తి చేశాడు.

# వేగవంతంగా జరుగుతున్న పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణాలు

## పనులు పరిశీలించిన రాష్ట్ర ప్లాంట్స్ అండ్ ప్రాజెక్ట్స్ మేనేజర్

సత్తుపల్లి అక్టోబర్ 4 ప్రభాతవార్త



పామాయిల్ పంటల సాగుకు పేరుగాంచిన సత్తుపల్లి ప్రాంతంలో రైతులు పండించిన పామాయిల్ గెలలురవాణాకుఅనుకూలంగా ఉండే విధంగా నియోజకవర్గ పరిధిలోని ఏన్కూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో 115 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అత్యాధునిక మలేషియా టెక్నాలజీతో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ప్లాంట్స్ అండ్ ప్రాజెక్ట్స్ మేనేజర్ ఎన్ శ్రీకాంత్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఫ్యాక్టరీ ప్రాంగణంలో సివిల్ పనులైన రోడ్లు, డ్రైన్లు, నిర్మాణాలు, మెకానికల్ పనులు నిర్మాణాలు సైతం వేగవంతంగా జరుగుతున్నాయి. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్‌ల సౌజన్యంతో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఫ్యాక్టరీ మంజూరికి, ప్రత్యేక చొరవ తీసుకొని గత ఉగాదినాడు ఫ్యాక్టరీ పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది.40 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ ఫ్యాక్టరీ గంటకు 15 టన్నుల సామర్థం తో గానుగ ఆడటానికి అధికారులు డిజైన్ చేశారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని త్వరలో ఫ్యాక్టరీ రైతులకు అందుబాటులోకి రానుందని రాష్ట్ర ప్లాంట్స్ అండ్ ప్రాజెక్ట్స మేనేజర్ అండ్ శ్రీకాంత్ రెడ్డి ఆదివారం ప్రభాతవార్త వివరించారు. పక్కన ఫ్యాక్టరీ ఇంచార్జ్ పవన్ కుమార్ ఉన్నారు.

# నేటి నుండి పెసర కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## ఖమ్మం, వైరాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

### కనీస మద్దతు ధర రూ. 8,750

ఖమ్మం వ్యవసాయం అక్టోబర్ 4: (ప్రభాతవార్త)



ఖమ్మం జిల్లాలో పెసర పంట కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మొదట ఖమ్మం, వైరా, మద్దులపల్లి లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించినా, తర్వాత మద్దులపల్లి కొనుగోలు కేంద్రాన్ని రద్దు చేయడం జరిగింది. దీనితో ప్రస్తుతం జిల్లాలో ఖమ్మం, వైరాలో మాత్రమే పెసర కొనుగోలు కేంద్రాలను మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో డిసిఎంఎస్ సొసైటీల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు.ఖమ్మం జిల్లాలో పెసర పంట సుమారు 30 వేల ఎకరాల్లో సాగు చేశారని ఒక అంచనా దీని ద్వారా పెసర పంట సుమారు 8500 క్వింటాళ్ళ పెసర పంటను కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. పెసర పంట కనీస మద్దతు ధర రూ. 8750 కి ప్రభుత్వం ప్రకటించింది.పంటను ఆన్లైన్ లో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే విక్రయ కేంద్రాలలో విక్రయించే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేశారు. వ్యవసాయ శాఖ అధికారి ధృవీకరణ పత్రం తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలని అధికారులు తెలియజేశారు.